# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 114, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 14 - జూలై - 2025




## మేటి నటుడికి కడసారి వీడ్కోలు...

జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిసిన కోట అంత్యక్రియలు

ఆదివారం కన్నుమూసిన కోట శ్రీనివాసరావు

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వైనం

కోటకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన పెద్ద మనవడు శ్రీనివాస్

## కోట మృతిపై ప్రధాని మోదీ స్పందన

ఆదివారం ఉదయం కన్నుమూసిన కోట శ్రీనివాసరావు




తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ

తరతరాలుగా తన నటనతో ఆకట్టుకున్నారని కితాబు



## ఈనెల 26న సింగపూర్‌కి ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: త్వరలో ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే ప్రధాన అజెండాగా ఈనెల 26 నుంచి 30 వరకు అక్కడ ఆయన పర్యటించనున్నారు. రాజకీయ, వ్యవస్థీకృత, వ్యాపార వర్గాలతో చంద్రబాబు బృందం సమావేశం కానుంది. నగరాల ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి అంశాలపై చర్చలు జరపనున్నారు. సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, అధికారులు కాటమనేని భాస్కర్, ఎన్ యువరాజ్, కార్తికేయ మిశ్రా, కె కన్నబాబు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నుంచి సాయికాంత్ వర్మ సింగపూర్ వెళ్లనున్నారు.







## వైభవంగా సికింద్రాబాద్ లష్కర్ బోనాలు..

సికింద్రాబాద్: సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి తెల్లవారుజామునే మహా మంగళ హారతి ఇచ్చారు. అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు దర్శించుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, తొలి బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలకు మంత్రి బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా 6



క్యూలైన్లు ఏర్పాటు చేశారు. మహాకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. నేడు బోనాలు, ఫలహారబండ్ల ఊరేగింపు, 14న రంగం, పోతరాజుల గావు, అంబారీపై అమ్మవారి ఊరేగింపు ఉండనుంది. ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. మిగతా.. 2లో



## 'స్పేస్ పాలసీ'ని ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

ఐదేళ్లపాటు అమలులో ఉండేలా మార్గదర్శకాలు జారీ

స్పేస్ పాలసీ అమలుకు ఏపీ స్పేస్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

# తెలంగాణ మరో కొత్త రాజకీయ పార్టీ

- గతంలో తెలంగాణ నిర్మాణ పార్టీ'
- మల్లన్నపై దాడి.. కొత్త పార్టీ ప్రకటనతో రాజకీయ వేడి
- తీన్మార్ మల్లన్న కార్యాలయంలో కాల్పులు



- బీసీలను ఏకం చేస్తూ ఈ పార్టీ భవిష్యత్ కార్యచరణ ఉంటుందని ప్రకటించడం పొలిటికల్ హీట్‌ను మరింత పెంచింది

హైదరాబాద్:తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కొత్త పార్టీని స్థాపించనున్నట్లు ప్రకటించారు. బీసీలను ఏకం చేస్తూ ఈ పార్టీ భవిష్యత్ కార్యచరణ ఉంటుందని ప్రకటించడం పొలిటికల్ హీట్‌ను మరింత పెంచింది.

తీన్మార్ మల్లన్న కార్యాలయంలో కాల్పులు మిగతా.. 2లో

## మా అణ్వాయుధ కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల కోసమే: పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



- ఇటీవల ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్
- ఆ సమయంలో అణు ఉద్రిక్తతలు ఏర్పడ్డాయని వార్తలు

## బీహార్ లో బంగ్లాదేశీయులకూ ఓటుహక్కు

ఓటర్ జాబితాలో నేపాల్, మయన్మార్ పౌరుల పేర్లు



- ఎలక్షన్ కమిషన్ సవరణ సర్వేలో బయటపడుతున్న అక్రమాలు
- అనర్హులను ఏరివేస్తామంటున్న ఈసీ అధికారులు




## డీజీపీకి కవిత ఫిర్యాదు

- విచక్షణాధికారాలు ఉపయోగించి ఆయన్ను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలి
- మల్లన్నపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఆమె ఫిర్యాదు
- "తెలంగాణలో మహిళలకు ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది
- బోనం ఎత్తుకున్న ఆడబిడ్డను అమ్మవారిలా చూసే సంస్కృతి మనది




## కోట ఒకే సీన్ లో రెండు రకాలుగా నటించగలరు: సీఎం చంద్రబాబు

- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కోట
- ఆదివారం తెల్లవారుజామున కన్నుమూత
- కోట భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

# రాష్ట్ర బీజేపీ నేతలు ప్రధాని మోదీపై ఒత్తిడి తేవాలి

**బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి**

బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే సామాజిక బహిష్కరణ విధించండి

రాహులే ప్రధానిగా ఉంటే.. 48 గంటల్లో బీసీ రిజర్వేషన్లు!

కేంద్రం నుంచి సాధించుకుని వచ్చేవాడిని



హైదరాబాద్: 'బీసీ రిజర్వేషన్లపై మాకు చిత్తశుద్ధి లేదని కొందరు విమర్శిస్తున్నారు. చిత్తశుద్ధి లేనిది బీజేపీకి. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్ క్రిష్ణయ్య దీన్ని సాధించాలి. మోదీ స్థానంలో రాహుల్‌గాంధీ ప్రధానిగా ఉండి ఉంటే 48 గంటల్లో నేను బీసీ రిజర్వేషన్లను సాధించుకు వచ్చేవాడిని. ప్రధాని మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు ప్రశ్నించాలి. బీజేపీ నాయకులు నిబద్ధతను చూపించాలి'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మిగతా.. 2లో

## అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ పునరుద్ధరణ.. ఏపీ ప్రభుత్వం ఆదేశాలు




- రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- 2015లో జరిపిన ఇంటింటి సర్వే ఆధారంగా 1,575 కుటుంబాలు పింఛన్లకు అర్హులుగా గుర్తింపు
- రూ.524.70 కోట్ల నిధులు మంజూరు

## రాజ్యసభకు నలుగురు ప్రముఖులు.. నామినేట్ చేసిన రాష్ట్రపతి



ఢిల్లీ: రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా నామినేట్ చేశారు. పలువురు సభ్యుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో కొత్త సభ్యులను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాహిత్యం,

## శ్రీశైలం జలాశయానికి తగ్గిన వరద ప్రవాహం



సున్నిపెంట సర్కిల్: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,49,826 క్యూసెక్కులు జలాశయంలోకి చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 1,15,625 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు నుంచి 20,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 33,015 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఒక స్పిల్ వే గేటు ఎత్తి 27,295 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883.30 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 206.9 టీఎంసీలుగా నమోదైంది.

# మేటి నటుడికి కడసారి వీడ్కోలు...

హైదరాబాద్: విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి అంత్యక్రియలు ముగిశాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం (జూలై 13) ఉదయం హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. సినీ ప్రముఖులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య ఆయన అంత్యక్రియలు హైదరాబాద్‌లోని మహాప్రస్థానంలో జరిగాయి. ఆయన పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఫిల్మ్ నగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర సాగింది. వందలాది మంది సినీ ప్రముఖులు, అభిమానులు ఆయనకు కడసారి నివాళులర్పించారు. మెగాస్టార్ చిరంజీవి, ప్రకాశ్ రాజ్, వెంకటేశ్, రానా దగ్గుబాటి వంటి పలువురు సినీ ప్రముఖులు కోట శ్రీనివాసరావుకు నివాళులర్పించారు. చిరంజీవి ఆయన భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి, ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వీరిద్దరూ ఒకే సినిమాతో (ప్రాణం ఖరీదు, 1978) తమ సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితర రాజకీయ ప్రముఖులు కూడా ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. కోట శ్రీనివాసరావు తెలుగు సినీ చరిత్రలో తనదైన ముద్ర వేశారు. నాలుగు దశాబ్దాలకు పైగా తన సినీ జీవితంలో 750కి పైగా సినిమాల్లో నటించారు. ఆయన విలక్షణమైన నటనకు, ముక్కుసూటి వ్యక్తిత్వానికి పేరుగాంచారు. పద్మశ్రీ పురస్కారం అందుకున్న కోట శ్రీనివాసరావు 1999 నుండి 2004 వరకు విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యేగా కూడా పనిచేశారు. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు.

# కోట మృతిపై ప్రధాని మోదీ స్పందన

హైదరాబాద్: టాలీవుడ్ సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోట మరణం పట్ల ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి" అంటూ మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. కోట గతంలో బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన సంగతి తెలిసిందే.

## 'స్పేస్ పాలసీ'ని ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: ఏపీ ప్రభుత్వం స్పేస్ పాలసీని ప్రకటించింది. ఐదేళ్లపాటు అమలులో ఉండేలా మార్గదర్శకాలు జారీ చేసింది. స్పేస్ పాలసీ అమలుకు ఏపీ స్పేస్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారుల్ని ఆదేశించింది. అంతరిక్ష ప్రాజెక్టుల విషయంలో పెట్టుబడిదారులకు ఈ కార్పొరేషన్ సాయం చేస్తుందని వెల్లడించింది. మౌలిక వసతుల అభివృద్ధి, స్టార్టప్ నిధులు, పెట్టుబడులను ఆకర్షించాలని.. దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలని కార్పొరేషన్‌కు నిర్దేశించింది. శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో స్పేస్ సిటీలు ఏర్పాటు చేస్తామని పేర్కొంది. భూ కేటాయింపు, దరఖాస్తుల పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

# బీహార్ లో బంగ్లాదేశీయులకూ ఓటుహక్కు

బీహార్ : అసెంబ్లీ ఎన్నికల సంసిద్ధత కోసం బీహార్ లో ఎలక్షన్ కమిషన్ (ఈసీ) చేపట్టిన ఓటర్ జాబితా సవరణ సర్వేలో పలు షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయి. బీహార్ లో అక్రమంగా నివాసం ఉంటున్న పలువురు బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ పౌరులు కూడా ఓటు హక్కు పొందారని తేలింది. ఓటర్ జాబితాలో వారి పేర్లు ఉన్నాయని ఈసీ అధికారులు చెబుతున్నారు. ఆగస్టు 1 నుంచి ఇలాంటి అనర్హుల పేర్లను ఓటర్ జాబితాలో నుంచి తొలగిస్తామని పేర్కొన్నారు ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఈ సర్వేపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, ఈసీ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించాయి. అనర్హుల పేరుతో ప్రతిపక్షాల ఓటు బ్యాంకును ఓటర్ జాబితా నుంచి తొలగించేందుకే ఈ సర్వే చేపట్టిందని ఆరోపించాయి. ఈ విషయంపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈసీ చేపట్టిన సర్వే రాజ్యాంగబద్ధమేనని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు.. ఎన్నికల ముందు సర్వే చేయడంపై ఈసీని ప్రశ్నించింది.

## మా అణ్వాయుధ కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల కోసమే: పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్


ఢిల్లీ: భారత్ ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో అణు ఉద్రిక్తతలు ఏర్పడ్డాయని, పాకిస్థాన్ అణుదాడికి సిద్ధమైందని వచ్చిన కథనాలను ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తోసిపుచ్చారు. పాకిస్థాన్ అణ్వాయుధ కార్యక్రమం శాంతియుత ప్రయోజనాల కోసం, ఆత్మరక్షణ కోసమే తప్ప, ఇతరులపై దాడుల కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో పాకిస్థాన్ నుంచి "అణు బ్లాక్‌మెయిల్" కుట్రలు జరిగాయని ఆరోపణలు రావడంతో, భారత్ వాటిని ద్వైపాక్షికంగా ఎదుర్కొంటామని శపథం చేసింది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనే, భారత్ సింధు నదీ జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దీనికి ప్రతిస్పందనగా, పాకిస్తాన్ తమ "సంపూర్ణ బలంతో" ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఈ ప్రకటన అణు బెదిరింపుగానే భావించాల్సి ఉంటుందని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఏప్రిల్ 22న పహల్గామ్ దాడికి ప్రతీకారంగా మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే షెహబాజ్ షరీఫ్ అణ్వాయుధాల గురించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. పాకిస్థాన్ యొక్క అణ్వాయుధ సామర్థ్యం దేశ భద్రతకు కట్టుబడి ఉందని, కానీ అది దౌర్జన్యం చేసేందుకు ఉద్దేశించినది కాదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడటమే పాకిస్థాన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## కోట ఒకే సీన్ లో రెండు రకాలుగా నటించగలరు: సీఎం చంద్రబాబు



అమరావతి: తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన కోట శ్రీనివాసరావు (83) ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జూబ్లీహిల్స్‌లోని కోట నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోట శ్రీనివాసరావు నటనా ప్రతిభ, సినీ రంగానికి చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. కోట శ్రీనివాసరావు నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ సినిమాల్లో 750కి పైగా చిత్రాల్లో నటించి, విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనదైన ముద్ర వేశారని వివరించారు. "కోట శ్రీనివాసరావు గారి మృతి తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు. ఆయన విభిన్న పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన కళాత్మక కృషి, నటనా నైపుణ్యం ఎప్పటికీ గుర్తుండిపోతాయి" అని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "కోట శ్రీనివాసరావుతో నాకు సన్నిహిత అనుబంధం ఉంది. 1999లో నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్నప్పుడు కోట బీజేపీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. పదవీకాలంలో ప్రజాసేవకు పాటుపడ్డారు. కోట నటనాపరంగా ఎంతో ప్రతిభావంతుడు. ఒకే సీన్ లో ఏడిపించగలరు, భయపెట్టగలరు... ఆ సామర్థ్యం కోట సొంతం. పద్మశ్రీ, 7 నంది అవార్డులతో సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నారు" అని చంద్రబాబు వివరించారు. కోట మృతిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సినీ ప్రముఖులు చిరంజీవి, పవన్ కల్యాణ్, ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. కోట శ్రీనివాసరావు సినీ, రాజకీయ రంగాల్లో చేసిన సేవలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు కొనియాడారు.

## అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ పునరుద్ధరణ.. ఏపీ ప్రభుత్వం ఆదేశాలు



అమరావతి: రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు పింఛన్‌ను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. వైకాపా ప్రభుత్వం ఈ పింఛన్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన మంత్రిమండలి భేటీలో పునరుద్ధరణకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలోనే రాజధాని నిర్మాణంలో జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పింఛన్లను మంజూరు చేస్తూ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో జరిపిన ఇంటింటి సర్వే ఆధారంగా 1,575 కుటుంబాలు పింఛన్లకు అర్హులుగా గుర్తించారు. మరోవైపు నేలపాడులో ప్రజాప్రతినిధులు, అధికారుల క్వార్టర్స్ పెండింగ్ పనుల పూర్తికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ.524.70 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. 18 టవర్లలో 432 అపార్ట్‌మెంట్ యూనిట్ల నిర్మాణం జరుగుతోంది.

# వైభవంగా సికింద్రాబాద్ లష్కర్ బోనాలు..



ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. అమ్మవారిని భారత రాష్ట్ర సమితి నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు.

వైభవంగా సికింద్రాబాద్ లష్కర్ బోనాలు.. అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

చరిత్రాత్మకమైన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇవాళ ఉదయం 4 గంటలకు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ద్వారాలు తెరిచారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి తొలిపూజ చేసి బోనం సమర్పించారు. అనంతరం సాధారణ భక్తులకు అమ్మవారిని దర్శించుకునేందుకు అనుమతించారు. ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎంకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఈటల రాజేందర్ దర్శించుకున్నారు. అనాదిగా హైదరాబాద్‌లో బోనాల పరంపర కొనసాగుతుందన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. ఆదివారం బోనాలు, సోమవారం రంగం కార్యక్రమంలో భాగంగా భవిష్యవాణి ఉంటుంది. తెలంగాణ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది.

అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం ఆరు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇందులో రెండు క్యూలైన్లు బోనాలతో వచ్చే మహిళల కోసం, ఒకటి వీఐపీ పాస్‌లతో వచ్చే వారికి, మిగతావి సాధారణ భక్తులకు కేటాయించారు. బోనాలతో వచ్చే మహిళలతోపాటు ఐదుగురు కుటుంబ సభ్యులను అనుమతిస్తారు. దేవదాయ శాఖ అధికారులు దేవాలయం మొత్తం రంగులు, పువ్వులు, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు 24 గంటలు పారిశుధ్య పనులు నిర్వహించేలా సిబ్బందిని నియమించారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. జలమండలి అధికారులు ఐదు ప్రాంతాల్లో మంచినీటి శిబిరాలను ఏర్పాటు చేసి వాటర్‌బాటిళ్లు, మంచినీటి ప్యాకెట్లు అందించనున్నారు. మహంకాళి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో డీఎంఅండ్‌హెచ్‌వో ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్‌లను సిద్ధంగా పెట్టారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భక్తులను అలరించేందుకు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళాకారులతో కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శివసత్తులు, జోగినుల కోసం అధికారులు ప్రత్యేక సమయాన్ని కేటాయించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు వారికి ప్రత్యేకంగా అనుమతిస్తారు. ఆ సమయంలో తమ సంప్రదాయ పద్ధతిలో వచ్చి అమ్మవారిని దర్శించుకోవచ్చు. బాటా వైపు నుంచి క్యూలైన్లలో కాకుండా నేరుగా ఆర్చ్ గేటు వరకు అనుమతిస్తారు.

# కోట శ్రీనివాసరావు జీవితంలో కోల్పోయినవి ఆ రెండే..!



హైదరాబాద్: విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు లేరనే వార్త చిత్ర పరిశ్రమతో పాటు, యావత్ తెలుగు ప్రేక్షకులను దిగ్భ్రాంతికి గురి చేసింది. వందల సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు. సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. 40ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన ఆయన తన జీవితంలో కోల్పోయిన విషయాలు రెండే రెండు ఉన్నాయని ఓ సందర్భంలో గుర్తు చేసుకుని బాధపడ్డారు. "నా మొత్తం జీవితంలో కోల్పోయిన విషయాలు రెండున్నాయి. ఒకటి సరైన సమయంలో కుటుంబంతో గడపలేకపోయాను. షూటింగ్స్ ఉండి నెలకో, రెండు నెలలకో ఓసారి ఇంటికి వచ్చిన సందర్భాలున్నాయి. నాకు ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు. పిల్లల చిన్నతనంలో వారి అచ్చటా ముచ్చట పెద్దగా చూసుకుంది లేదు. వారి వెనకాల ఉండి నడిపించింది లేదు. నా అదృష్టం ఏంటంటే పిల్లలు చదువుకుని, బుద్ధిమంతులయ్యారు. ఇక రెండోది- జనరల్ నాలెడ్జ్ లేకుండా పోయింది. పొద్దున్న ఐదింటికో, ఆరింటికో వెళ్లిపోయేవాడిని. తిరిగి వచ్చేసరికి అర్ధరాత్రి దాటి ఏ రెండో అయ్యేది. ప్రపంచంలో ఏం జరుగుతుందనేది కూడా పట్టించుకోలేదు. ఈ రెండింటి గురించి తలుచుకొని నాలో నేను ఏడుస్తూ ఉంటాను. నా జీవితం ఎలా అయిపోయిందంటే అప్పుడు తినడానికి టైమ్ లేదు. ఇప్పుడు తిందామంటే తినలేను. అప్పట్లో ఎవరు ఏం చేసేవారో కూడా తెలిసేది కాదు. పుట్టినరోజులు, పెళ్లిరోజులు.. ఏవీ పట్టేవి కావు. ఎవరికైనా టైమ్ వస్తే టైమ్ ఉండదని అర్థమైంది. ఆ రోజులు అలా గడిచిపోయాయి"

కోట శ్రీనివాసరావు అపురూప 'చిత్ర'మాలిక

"నా కొడుకు మరణం నాకు చాలా పెద్ద దెబ్బ. ఎంతో బాధను మిగిల్చింది. ఆత్రేయగారు అన్నట్టు.. 'అనుకున్నామని జరగవు అన్నీ.. అనుకోలేదని ఆగవు కొన్ని' జీవితం వెళ్లిపోయింది.. వెళుతోంది.. ఈ వయసులో పితృశోకం భరించవచ్చు. పుత్ర శోకం భరించలేం. తండ్రిగా ఆ బాధను అనుభవిస్తున్నాను. ఈ దుఃఖాన్ని ఎవరూ పూడ్చలేరు. దేవుడు ఈ కష్టం ఇచ్చాడని ఏడుస్తూ కూర్చుంటే నన్ను నమ్ముకున్నవారు ఉన్నారు. వాళ్లేమై పోతారు. ఎలాగూ తప్పదు కాబట్టి.. నడిపించాలి అంతే" అని పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకొంటూ కోట బాధపడ్డారు.

అందుకే హీరోగా చేయలేదు!

అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు హీరోగా మాత్రం చేయలేదు. అందుకు కారణాన్ని కూడా పంచుకున్నారు. "నేను పరిశ్రమలోకి వచ్చేటప్పుడే దృష్టి హీరో పాత్రలపై లేదు. నాకప్పటికే 40 వచ్చాయి. ఇప్పటికీ నా ఇంటి ముందు నుంచి ఎవరైనా వెళ్తే 'నటుడు కోట శ్రీనివాసరావు ఇల్లు' అనుకుంటారు. అదే నేను తదుపరి కాలంలో హీరో గానో, దర్శకుడిగానో, నిర్మాతగానో అయి ఉంటే 'వీడికెందుకురా ఈ పనులు' అని పరాచకాలు ఆడి ఉండేవారు. నాకు అది ఇష్టం లేదు. హీరోగా చేయాలన్న ఆలోచన లేదు కాబట్టే ఇంకా జీరో కాకుండా ఉన్నాను. పరిశ్రమకు ఎంతగానో రుణపడి ఉన్నాను" అని చెప్పుకొచ్చారు.

# రాష్ట్ర బీజేపీ నేతలు ప్రధాని మోదీపై ఒత్తిడి తేవాలి



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన కోసం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించినందుకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఇతర నాయకులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రిజర్వేషన్ల విషయంలో తనను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అన్నారు. బీసీల వందేళ్ల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని తెలిపారు. 'కులగణన చేస్తామని భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ ప్రకటించారు. ఆయన మాట మాకు శిలాశాసనం. నాయకుడు మాట ఇస్తే దాన్ని నేరవేర్చాల్సిన బాధ్యత నాది, మా పీసీసీ అధ్యక్షుడిది . ఏడాదిలో పక్కాగా కులగణన పూర్తి చేశాం. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తెలంగాణ మోడల్‌లో కులగణన చేయాలని దేశమంతా చెబుతున్నారు. కులగణనకు వ్యతిరేకమని బీజేపీ గతంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని జంతర్ మంతర్‌లో నిర్వహించిన ధర్నాకు 16 పార్టీలు మద్దతు ఇచ్చాయి. మనం తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించింది. తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసింది'అని సీఎం పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే సామాజిక బహిష్కరణ

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకించేవారికి సామాజిక బహిష్కరణ శిక్ష విధించాలని సీఎం పిలుపునిచ్చారు. 'రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా నేను సిద్ధం. అర్ధరాత్రి కూడా మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేస్తా. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంతకాలం ఈ ఎన్నికలు వాయిదా వేశాం. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసింది. ఈ చట్టం చేసినప్పుడు మంత్రులుగా బీసీలైన గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. కేసీఆర్ ఇప్పుడు వాళ్లను మాపైకి ఉసిగొల్పుతున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ మేం ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది నేను. నాకు తోడుగా ఉండండి. రక్షణ కవచంలా ఉండి రిజర్వేషన్లను కాపాడుకోవాలి. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తా. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, కాగితం పెట్టించిన వాళ్లను సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించండి. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం. అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలు అయితేనే నిజమైన విజయం. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా కావాలి'అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# డీజీపీకి కవిత ఫిర్యాదు

హైదరాబాద్: తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మల్లన్నపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఆమె ఫిర్యాదు చేశారు. విచక్షణాధికారాలు ఉపయోగించి ఆయన్ను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. "తెలంగాణలో మహిళలకు ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. బోనం ఎత్తుకున్న ఆడబిడ్డను అమ్మవారిలా చూసే సంస్కృతి మనది. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో మహిళలు రాజకీయాల్లోకి వస్తూ ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు పరుషపదజాలంతో విమర్శలు చేస్తే వచ్చేవాళ్లు కూడా వెనక్కి తగ్గే పరిస్థితి ఉంటుంది. ఉచ్ఛరించలేని దారుణమైన వ్యాఖ్యలను మల్లన్న చేశారు. ఆడబిడ్డలు రాజకీయాల్లోకి రావద్దా?ఏదైనా ఉంటే అంశం ప్రాతిపదికన మాట్లాడాలి తప్ప ఏం మాటలివి? దాదాపు ఏడాదిన్నరగా బీసీ సమస్యలపై తెలంగాణ జాగృతి తరఫున పోరాటం చేస్తున్నాం. ఏ రోజూ తీన్మార్ మల్లన్నను ఒక్క మాట కూడా అనలేదు. నన్ను ఆయన ఎందుకు అలా అన్నారో తెలియదు.

వాళ్లిద్దరిపై ఫ్రస్ట్రేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు..తీన్మార్ మల్లన్న ఆగ్రహం

తెలంగాణ ప్రజలు పరుష పదజాలాన్ని సహించరు. మల్లన్న చేసిన వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు జాగృతి కార్యకర్తలు వెళ్లారు. సామాన్యులపై కాల్పులు జరిపేంత క్రూరత్వం ఎందుకు?ఇది ప్రజాస్వామ్యం. దీనిలో అనేకమంది ప్రజల జీవితాలు ముడిపడి ఉన్నాయి. జాగృతి ఎన్నో కార్యక్రమాలు చేసింది.. అందులో బీసీ ఉద్యమం ఒకటి. ఇంకా చాలా కార్యక్రమాలు చేస్తాం. నాలాంటి వాళ్లను కోట్లాది మందిని తయారు చేస్తా. తక్షణమే తీన్మార్ మల్లన్నను సీఎం రేవంత్ అరెస్ట్ చేయించాలి. మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్‌ను కలుస్తాం" అని కవిత అన్నారు.

డీజీపీకి కవిత ఫిర్యాదు

తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై డీజీపీకి కవిత ఫిర్యాదు చేశారు. పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలతో ఆమె డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాజ్యసభకు నలుగురు ప్రముఖులు.. నామినేట్ చేసిన రాష్ట్రపతి

ఢిల్లీ: రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా నామినేట్ చేశారు. పలువురు సభ్యుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో కొత్త సభ్యులను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాహిత్యం, సైన్స్, కళలు మరియు సామాజిక సేవ వంటి రంగాలలో విశేష సేవలందించిన ప్రముఖులను రాజ్యసభకు నామినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా లాయర్ ఉజ్వల్ నిగమ్, సదానందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేశారు.

ఇదీ నేపథ్యం..

ఉజ్వల్ దేవరావు నికమ్.. 26/11 ముంబై ఉగ్రవాద దాడులతో సహా అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ కేసులను వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.

సదానందన్ మాస్తే.. కేరళలో అట్టడుగు వర్గాలకు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సామాజిక కార్యకర్త, విద్యావేత్త.

హర్ష్ వర్ధన్ ష్రింగ్లా.. భారత మాజీ విదేశాంగ కార్యదర్శి, దౌత్యవేత్త.

డాక్టర్ మీనాక్షి జైన్.. ప్రముఖ చరిత్రకారిణి, విద్యావేత్త.

# తెలంగాణ మరో కొత్త రాజకీయ పార్టీ

మొదటి పేజి తరువాయి



తీన్మార్ మల్లన్న కార్యాలయంలో కాల్పులు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేపట్టిన బీసీ ఉద్యమాన్ని తప్పుబడుతూ మల్లన్న పలు వ్యాఖ్యలు చేశారు. మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాగృతి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిపల్లిలోని ఆయన ఆఫీస్‌పై దాడి చేశారు. అయితే, దాడితో అప్రమత్తమైన తీన్మార్ మల్లన్న గన్‌మెన్‌లు గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపారు.

తెలంగాణ మరో కొత్త రాజకీయ పార్టీ

జాగృతి కార్యకర్తల దాడిపై తీన్మార్ మల్లన్న మీడియాతో మాట్లాడారు. నాపై హత్యాయత్నం జరిగింది. నన్ను కాపాడేందుకు గన్ మెన్ ఫైర్ చేశారు. దాడి నాపై చేసి.. కవిత డీజీపీకి ఫిర్యాదు చేయడం సిగ్గు చేటు. పక్కా ప్లాన్ ప్రకారం దాడి చేశారు. దాడికి ఉసిగొల్పిన కవిత శాసన మండలి సభ్యత్వం రద్దు చేయాలి. త్వరలో రాజకీయ పార్టీ పెడతా.. బీసీలను ఏకం చేస్తానని తెలిపారు.

గతంలో తెలంగాణ నిర్మాణ పార్టీ'

2023లో తీన్మార్ మల్లన్న ఓ కేసులో భాగంగా చర్లపల్లి జైలులో శిక్షను అనుభవించారు. చర్లపల్లి జైలు నుంచి విడుదల అనంతరం 'తెలంగాణ నిర్మాణ పార్టీ' పేరుతో రాజకీయపార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో (2024) మేడ్చల్ అసెంబ్లీ స్థానం నుంచి తన పార్టీ తరఫున పోటీ చేస్తానని తెలిపారు.అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు ప్రజల మనోభావాలు గౌరవించేందుకు కాదని, మహారాష్ట్ర రాజకీయాల్లోకి ప్రవేశం కోసమేనని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చేది యువతేనని..రైట్ రీ కాల్ తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఇప్పుడు మరోసారి తీన్మార్ మల్లన్న తాను కొత్త రాజకీయ పార్టీని పెట్టనున్నట్లు ప్రకటించడం గమనార్హం.

## న్యాయ వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం
# సంరక్షణకు కృషి చేయాలి

### రాష్ట్ర హై కోర్టు జడ్జి – పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్



శుభోదయం న్యూస్/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి జులై 13: ఆదివారం ఓదెల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హై కోర్టు జడ్జి – పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్, హై కోర్టు జడ్జీలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్, జే. శ్రీనివాస్ రావులతో కలిసి విచ్చేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.రాష్ట్ర హై కోర్టు జడ్జి – పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హై కోర్టు జడ్జి – పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారు.

## హైకోర్టు జడ్జిలను మర్యాదపూర్వకంగా కలసిన సీపీ



శుభోదయం న్యూస్/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి జులై 13: పెద్దపల్లి జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్టు క్లాసు కోర్టు ఓదెల మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి ఈరోజు ఓదెల కు చేరుకున్న గౌరవ శ్రీ జస్టిస్ కె లక్ష్మణ్, హై కోర్ట్, తెలంగాణ, అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, పెద్దపల్లి గారిని రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేశారు.

## గౌతమి నగర్ లోని గ్లోరియస్ మినిస్ట్రీస్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న.....
## రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున గౌతమి నగర్‌లోని గ్లోరియస్ మినిస్ట్రీస్ చర్చ్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి, శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. మేరీ సిస్టర్ కి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గౌరవ ఎమ్మెల్యేకి సతీమణి మనాలి ఠాకూర్. ఈ సందర్భంగా గ్లోరియస్ మినిస్ట్రీస్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికురాలు మేరీ సిస్టర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు.



నిర్వహించగా, మనాలి ఠాకూర్ ప్రార్థనల్లో భాగస్వాములై, అనంతరం మేరీ సిస్టర్ ని కలిసి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మేరీ చేసిన ఆధ్యాత్మిక సేవలను అభినందిస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో, శాంతితో, మరింత కాలం ప్రజాసేవలో నిమగ్నంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ మత, ఆధ్యాత్మిక సేవల ద్వారా సమాజాన్ని మారుస్తున్న నేతలను గౌరవించడమే మన సంస్కృతి. మేరీ సిస్టర్ ఈ ప్రాంత ప్రజలకు ఆశాజ్యోతి లాంటి వారు. ఆమె చేస్తున్న సేవలు అనేక హృదయాలను తాకుతున్నాయి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు, సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చర్చ్ సభ్యులు మనాలి ఠాకూర్ గారికి సాదర స్వాగతం పలుకుతూ, ఆమె ప్రజల పట్ల చూపుతున్న అనురాగానికి, సమాజ సేవకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి నీళ్లు ఇవ్వడం చేతకాక పోతే
# కాళేశ్వరం ప్రాజెక్టు అప్పగించండి

### అజ్ఞాని రెవంత్ రెడ్డి పాలనలో తిరోగమనంలో తెలంగాణ రాష్ట్రం
### బి. ఆర్. ఎస్ పార్టీ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రైతంగానికి సాగునీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అన్నాదాతలను గొస పెడుతుందని.. ప్రస్తుతం రైతాంగానికి సాగు నీరు అందించేందుకు కాళేశ్వరం జోన్ పరిధిలో ఉన్న ప్రాజెక్టులు సిద్దంగా ఉన్నాయని... రైతంగానికి నీళ్లవ్వడం చేతకాకపోతే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు అప్పగిస్తే మూడు రోజుల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మాజీ ఎమ్మెల్యే చందర్ నివాసంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కోరుకంటి చందర్ తో కలసి మంత్రి మాట్లాడారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి లో ముందుకు సాగి సుభిక్షంగా ఉంటే అజ్ఞాని రేవంత్ పాలనలో తెలంగాణ రాష్ట్రం తిరోగమనం వెళ్లిందన్నారు. ముర్కపు పాలనలో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని కేసీఆర్ సుభిక్షంగా ఉంచితే ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి అప్పుల పాలు చేస్తున్నాడు. కాంగ్రెస్ సర్కారు రైతాంగానికి కావాలనే నీళ్లు అందించడం లేదన్నారు. లక్షలాది ఎకరాలకు కావలసిన సాగునీరు సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు, కంపు మాటలతో కాలం వెళ్లదిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి అజ్ఞానంగా వ్యవహరిస్తున్నారని కేసీఆర్ పాలనలో సుభిక్షంగా



ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని రేవంత్ రెడ్డి అప్పుల పాలు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు జోన్ పరిధిలో మెడిగడ్డ, అన్నారం సుందిళ్ల కన్నెపల్లి బ్యారేజిలకు ఎలాంటి ఇబ్బందులు లేవని లక్షలాది ఎకరాలకు నీళ్లందించేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు. అజ్ఞాని ముఖ్యమంత్రి రేవంత్ ఇరిగేషన్ మంత్రికి సాధారణ వర్షపాతం లేనప్పుడు బ్యారేజి లోని నీటి నిల్వలు వాడుకోవాలన్నా సోయి లేదన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు కౌశిక హరి నడిపెల్లి మురళీధర్ రావు, పి.టి.స్వామి, పెంట రాజేష్, బొడ్డు రవీందర్, నారాయణ దాసు మారుతి, చిలకలపల్లి శ్రీనివాస్, అచ్చే వేణు, నూతి తిరుపతి, ఇంజపూరి నవీన్, జిట్టవేన ప్రశాంత్ ఇరుగురాళ్ల శ్రావన్, బుర్ర వెంకటేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను గాలికి వదిలిన కేంద్ర ప్రభుత్వం

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు
### రేగొండలో ఘనంగా సిపిఐ భూపాలపల్లి జిల్లా మహాసభలు ప్రారంభం



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, రేగొండ మండల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికి వదిలేసిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రేగొండలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అరుణ పతాకాన్ని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి అంజలి ఘటించారు. అనంతరం మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ అభివృద్ధికి నిధుల కేటాయింపులో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఎంపికైన బిజెపి పార్లమెంట్ సభ్యులు, మంత్రులు కేంద్ర



ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు తీసుకురావాలని, తెలంగాణ ప్రాంతానికి రావలసిన ప్రాజెక్టులు, పరిశ్రమలు సాధించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటినా వాటిని నియంత్రించడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, రూపాయి విలువ పతనంతో పతనమైన భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టకుండా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తున్నదని అన్నారు. నిత్యావసరాల ధరల పెంపును అరికట్టకుండా బ్లాక్ మార్కెటింగ్ దారులకు వంత పాడుతున్నారని దుయ్యబట్టారు. హిందువులు, ముస్లింల పేరుతో ప్రజలను విడగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను, సీబీఐ, ఈడీ వంటి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని, మాట వినని ప్రతిపక్ష పార్టీ నాయకులపై వాటిని ఉసిగొల్పుతున్నారని అన్నారు. అలాగే బీజేపీ యేతర ప్రభుత్వాలపై గవర్నర్ ల వ్యవస్థతో పెత్తనం చెలాయించాలనే కుట్రను సుప్రీం కోర్టు ఇటీవల తప్పు పట్టిందని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను గాలికొదిలి అధికార,విపక్ష నేతల సవాళ్లు హాస్యాస్పదం రాష్ట్రంలో ప్రజాసమస్యలను గాలికి వదిలి అధికార, విపక్ష పార్టీల నాయకులు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలపై వారికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల సమస్యలపై దృష్టి



సారించాలని హితవు పలికారు. నిరంతరం పేదల, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడే కమ్యూనిస్టులుగా తాము ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని చెప్పారు. రానున్న రోజులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయాలని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రేగొండలో ఘనంగా సీపీఐ జిల్లా మహాసభలు ప్రారంభం రేగొండ మండల కేంద్రంలో సీపీఐ ఐదవ జిల్లా మహాసభలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభకు కొరిమి సుగుణ, సొత్కు ప్రవీణ్, క్యాతరాజు సతీష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ జిల్లా నివేదిక ప్రవేశపెట్టారు. జిల్లా నాయకులు మామిడాల సమ్మిరెడ్డి,పైళ్ల క్రాంతి కుమార్, పెరుమాండ్ల రాజయ్య, కుడుదల వెంకటేష్,రామ్ చందర్,సుధాకర్ రెడ్డి,గుంటి చంద్రమౌళి,మండల కార్యదర్శి పెంట రవి,నూకల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ఘనంగా బోనాల పండగ





బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో సంగమేశ్వర కాలనీలో గాండ్ల సంఘం ఆధ్వర్యం లో ఆషాఢమాసం బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు వేకువజాము నిద్రలేచి ఇంటిని శుద్ధి చేసి కొత్త కుండలో బోనం వండి పోతరాజులతో బాజా భజంత్రీలతో నృత్యాలతో వెళ్ళి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమం లో గాండ్ల సంఘం నాయకులు సభ్యులు ఆడపడుచులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డ పై దాడిని ఖండించిన జన్వాడ మాజీ ఎంపిటిసి తలారి మైసయ్య, మాజీ సర్పంచ్ రాచూరి ఐలయ్య, బిసి సంఘాలు



శుభోదయం ప్రతినిధి, శంకర్పల్లి : తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న కొత్త పార్టీని స్థాపిస్తున్నట్లు ప్రకటించారు. బీసీలను ఏకం చేస్తూ ఈ పార్టీ భవిష్యత్తులో కార్యచరణ ఉంటుందని ప్రకటించడంతో జాగృతి కార్యకర్తలు తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఆయనపై దాడిని ఖండిస్తూ జన్వాడ మాజీ ఎంపిటిసి తలారి మైసయ్య మరియు మాజీ సర్పంచ్ ఐలయ్య గారు బీసీ బిడ్డపై దాడిని ఖండిస్తూ బీసీకి చెందిన సంఘాలు మరియు బీసీ బిడ్డలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## బీసీ సంక్షేమ సంఘం శంకర్‌పల్లి మండల
# అధ్యక్షుడిగా మన్నే వెంకటేష్ ముదిరాజ్

### ప్రధాన కార్యదర్శిగా మంగలి సంపత్ కుమార్ నియామకం



శంకర్‌పల్లి, శుభోదయం న్యూస్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీ బి. వెంకటయ్య సమక్షంలో...శంకర్‌పల్లి మండలానికి మండల



అధ్యక్షుడిగా మన్నే వెంకటేష్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడిగా వడ్ల నర్సింహాచారి, మండల ప్రధాన కార్యదర్శిగా మంగలి సంపత్ కుమార్ అధికారికంగా నియమితులయ్యారు. ఇది బీసీ సంఘానికి మరియు శంకర్‌పల్లి మండలానికి ఒక గొప్ప ఘనత. ఇలాంటి నూతన నాయకత్వంతో బీసీ వర్గ అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుంది. అభినందనలు తెలియజేస్తూ, విజయం మార్గంలో ముందుకుసాగాలని ఆకాంక్షిస్తున్నాం. మరియు శంకర్పల్లి మండలంలో ఆయన నివాసంలో శాలువాతో సత్కరించారు.

## బిజెపి సంస్థగతలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి ఆదేశాల మేరకు....



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) రేగొండ మండల కేంద్రంలో రేపాక, గ్రామంలో ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక గ్రామంలో బిజెపి సంస్థాగత లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఎడూనూతుల నిశీధ్ధర్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి శ్రీ చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య గార్ల ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెండింగ్ బూత్ కమిటీలను వేయడం జరిగింది.బూత్ నం 231 అధ్యక్షులుగా పాగడాల మనోహర్ కార్యదర్శిగా పైడిపెల్ళి రవీందర్ మరో బూత్ నం 232 అధ్యక్షులుగా పోనుగంటి శ్రీనివాస్ కార్యదర్శిగా బండి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యదర్శిలకు మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతానికి కృషి చేయాలని కోరారు.జిల్లా సీనియర్ నాయకులు ఎర్రం సదాశివుడు చావటి సంతోష్ మాజీ బూత్ అధ్యక్షులు రాజు,ప్రశాంత్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పర్సనల్ సెక్రెటరీ భాస్కర్ శర్మ ను స్వాగతం పలికిన రామగుండం కాంగ్రెస్ సీనియర్ నాయకులు




గోదావరిఖని టౌన్,రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండము శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి పర్సనల్ సెక్రటరీ భాస్కర్ శర్మ కి శాలువా కప్పి స్వాగతం పలికిన రామగుండము మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,సీనియర్ నాయకుడు లింగ స్వామి,మాజీ కార్పొరేటర్ ముస్తపా,బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ,గడ్డం శ్రీనివాస్ దశరథం,చొప్పరి శ్రీనివాస్, డేవిడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ల సంఘం జిల్లా కోశాధికారిగా కొత్తకొండ తిరుపతి



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) గ్రామపంచాయతీ కారోబార్ల సంఘం జిల్లా కోశాధికారిగా నారాయణపురం గ్రామానికి చెందిన కొత్తకొండ తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో రాష్ట్ర నాయకులు పిల్లి రవన్న, జొన్నకోటి వెంకటేశ్, నాగరాజు, సురేందర్ ల ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కారోబార్ల సంఘం జేఏసీ ని ఏర్పాటు చేశారు. కాగా కొత్తకొండ తిరుపతిని కోశాధికారిగా నియమించారు. తన మీద నమ్మకంతో కోశాధికారిగా నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. కారోబార్ల సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

శుభోదయం
ప్రతి అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
WWW. SUBHODAYAMDAILY.COM
సోమవారం - 14 - జూలై - 2025

# ఘనంగా కనకదుర్గమ్మకు బోనాలు

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ ముద్దం**

**గత 8 ఏళ్లుగా వైభవంగా అమ్మవారికి బోనాలు: చైర్మన్ మొక్కల సత్యనారాయణ**



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్ ) జూలై 13 : బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ లోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో గత ఎనిమిదేళ్లుగా ఘనంగా బోనాలు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ తెలిపారు. ఆషాడ మాసం సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారికి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యఅతిథి ముద్దం నరసింహ యాదవ్ ను, ఆలయ కమిటీ చైర్మన్ మక్కల సత్యనారాయణ ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మక్కల సత్యనారాయణ మాట్లాడుతూ... శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఎంతో మైమగల్ల అమ్మవారిని, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం బోనాల రద్దీ పెరుగుతుందని, అమ్మవారు ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, బిసి సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, నాయకులు పిట్ల రాజు, పోచయ్య రాజు గౌడ్, బోయిన్ పల్లి రిటైల్ వైస్ చైర్మన్ రమేష్, రిటైల్ మార్కెట్ ప్రెసిడెంట్ మక్కల అశోక్, జనరల్ సెక్రెటరీ నిమ్మకాయల నర్సింగ్ రావు, బిజెపి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాయకులు మక్కల నర్సింగ్ రావు, ఆర్గనైజింగ్ డి.నర్సింగ్ రావు, పూల వీరయ్య, మహేష్ రాజు, శివశక్తి మల్లమ్మ, అండాలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిగాచి పరిశ్రమ కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోండి

## జిల్లా కార్మిక శాఖ అధికారికి కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): నిపుణులైన కార్మికులు విధులు నిర్వర్తించాల్సిన చోట దినసరి కూలీలతో విధులు నిర్వహించడం మూలంగానే సిగాచి పరిశ్రమలో ప్రమాదం చోటుచేసుకుందని యాజమాన్యం అత్యాశ, కక్కుర్తి మూలంగా 52 మంది కార్మికులు మృతి చెందడంతో పాటు మరో 30 మంది కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని. ఈ ఘోర దుర్ఘటనకు కారణమైన సిగాచి పరిశ్రమ యాజమాన్యంతో పాటు దినసరి కార్మికులను ప్రమాదకర విధులకు పంపిన సంబంధిత కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రవీందర్ రెడ్డిని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో డిసిఎల్ రవీందర్ రెడ్డి తో ఎమ్మెల్యే జిఎంఆర్ పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా పటాన్చెరు నియోజకవర్గంలోని పారిశ్రామికవాడలలో గల పరిశ్రమలలో జరుగుతున్న కార్మికుల హక్కుల ఉల్లంఘన పై చర్చించారు. ప్రధాన పరిశ్రమల తో పాటు చిన్న, మధ్య తరహా కెమికల్, ఫార్మా పరిశ్రమలలోని అత్యంత ప్రమాదకరమైన విభాగాల్లో అత్యంత శిక్షణ పొందిన ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్, క్యాజువల్ కార్మికులతో పాటు దినసరి కూలీలతో విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కూలీలకు విధులకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధిక డబ్బులు ఇస్తామంటూ కాంట్రాక్టర్లు కార్మికులను ప్రమాదాల్లోకి నెట్టేస్తున్నారని తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు మాత్రమే ఈ అంశాలు వెలుగు లోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాథమిక హక్కులైన ఈఎస్ఐ, పీఎఫ్, సేఫ్టీ షూస్ లాంటివి సైతం కల్పించకపోవడంతో పాటు వారికి సంబంధించిన ఎటువంటి రికార్డులు నమోదు చేయకుండా ప్రమాదకర విధుల్లోకి పంపిస్తున్నారని తెలిపారు. యాజమాన్యాల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల అత్యాశ వేలాది మంది కార్మికుల కుటుంబాల జీవితాలను ప్రమాదంలోకి నెట్టి వేస్తోందని తెలిపారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తో పాటు కార్మిక శాఖ విభాగం అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవడం తగ్గుతాయని తెలిపారు. భవిష్యత్తులో సిగాచి లాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండాలంటే నిరంతర తనిఖీలతోపాటు లేబర్ కాంట్రాక్టర్లపై నిఘా ఉంచాలని కోరారు.

# మెహేర్వలి కాలనీ సమస్యల పరిష్కారానికి ఈర్ల రాజు హామీ



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ పరిధి మెహేర్వలి కాలనీలో నూతనంగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ నాయకత్వంలోని కార్యవర్గం పిలుపు మేరకు బీజేపీ అమీన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మెహర్ వ్యాలీ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ఎదురవుతున్న సమస్యలను పరిశీలించారు. వర్షాకాలంలో తీవ్రంగా ఎదురవుతున్న వరదనీటి సమస్యను స్వయంగా పరిష్కరించేందుకు తన సొంత ఖర్చుతో వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమస్యను ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ చిన్న మెయిల్ అంజి రెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని తెలిపారు. కొద్ది రోజుల క్రితం మిషన్ భగీరథ పథకం ద్వారా కాలనీలో నీటి సమస్యను పరిష్కరించినట్లు గుర్తు చేశారు. కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ సహా పరిసరంలోని అన్ని కాలనీలు, అపార్టుమెంట్ల సమస్యల పరిష్కారం కోసం కూడా ఎంపీ, ఎమ్మెల్సీ సహకారంతో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా మెహేర్వలి కాలనీ సొసైటీకి మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన రాజేందర్ గౌడ్‌కు ఆయన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సొసైటీ సభ్యులు బీజేపీ మండల నేతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ అమీన్పూర్ మండల జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్ గౌడ్, దుర్గానగర్ ప్రెసిడెంట్ రాకేష్, మండల ఉపాధ్యక్షులు, సొసైటీ కార్యవర్గ సభ్యులు రాములు, పునీమా రెడ్డి, రామ్‌ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీదేవి పోచమ్మ శాఖంబరి దేవి
# విశేలంకరణలో భక్తులకు దర్శన

**అమ్మవారి దర్శించుకున్న జంపన ప్రతాప్**

**జంపన ప్రతాప్ ను ఘనంగా సన్మానించిన బస్తీ అధ్యక్షుడు డి.ఎం అశోక్ కుమార్**




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్ ) జూలై 13: న్యూ బోయిన్ పల్లి సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ లోని శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం పురష్కరించుకొని, శ్రీదేవి పోచమ్మ అమ్మవారు శాఖంబరి దేవి విశేలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ కూరగాయలతో విశేషంగా అలంకరించిన శాఖంబరి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ జంపన ప్రతాప్ ను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... కరువుకాటకాలు ఏర్పడినపుడు అమ్మవారు జీవరాశులన్నింటికి ఆహారం, కూరగాయలు, జీవజలాలను తన శరీరం నుండి విడుదల చేసి కాపాడినందున ఆషాడ మాసంలో అమ్మవార్లను శాఖంబరీ దేవీగా కొలుస్తారని పురాణాల్లో పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు డి.ఎం అశోక్ కుమార్, జి.ఎస్ యాదవ రావు, ధన్ రాజు, నాగేష్, బి.ఆర్ వెంకటేష్, బి. వెంకటేష్, సిద్ధార్థ, కొండల్ యాదవ్, జెపి యువసేన సభ్యులు వరప్రసాద్, పవన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అనాధ మృతదేహానికి ఎండిఆర్ ఫౌండేషన్
# ఆధ్వర్యంలో అంత్యక్రియలు



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లాలో మానవతా సేవలకు మద్దతుగా గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఎండిఆర్ ఫౌండేషన్, మరోసారి తన సహానుభూతి చాటుకుంది. ఇటీవల గుర్తు తెలియని ఓ అనాధ మృతదేహం ఎండిఆర్ ఫౌండేషన్‌కు



అప్పగించబడింది. అతనికి సంబంధించిన వివరాలు లభించకపోవడంతో, కుటుంబం ఉందో లేదో తెలియకపోవడంతో మానవతా దృక్పథంతో ఎండిఆర్ ఫౌండేషన్ తామే అతనికి కుటుంబ సభ్యులమని భావించి సంపూర్ణ ఘనతతో అంత్యక్రియలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధు మాట్లాడుతూ, "అనాధ మృతదేహం అని పేర్కొనడం కన్నా, ఇది దేవుడు మాకు అప్పగించిన ఒక బాధ్యత. ఎవరి సాయం లేకపోయినా, చివరి క్షణాల్లో మనుషులుగా మనం చూపవలసిన ప్రేమ, గౌరవమే నిజమైన మానవత్వం. అందుకే మా ఫౌండేషన్ నిరంతరం ఈ సేవలు చేస్తోంది," అని తెలియజేశారు. మరిన్ని సేవలు, విస్తృతంగా కొనసాగించాలన్న సంకల్పంతో ఎండీఆర్ ఫౌండేషన్ ముందడుగులు వేస్తోంది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ
# సముచిత ప్రాధాన్యత

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): శారీరక, మానసిక వైకల్యాలతో జన్మించినప్పటికిని వారి ప్రతిభ, పట్టుదలతో అద్భుతమైన విజయాలు సాధించే గొప్ప శక్తి దివ్యాంగులకు ఉందని, పటాన్చెరు నియోజకవర్గంలోని దివ్యాంగులతో అతి త్వరలో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయనున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం సాయంత్రం నియోజకవర్గంలోని పలువురు దివ్యాంగులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం వారితో మాట్లాడుతూ దివ్యాంగులందరినీ సొంత కుటుంబ సభ్యుల వలే కడుపులో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. గతంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న కష్టాలను స్వయంగా తెలుసుకుని నియోజకవర్గ పరిధిలోని 450 మంది దివ్యాంగులకు ఐదు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలను అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఇందుకు స్పందించిన దివ్యాంగులు మీరు అందించిన ద్విచక్ర వాహనాల ద్వారానే క్యాంపు కార్యాలయం వరకు వచ్చామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ దివ్యాంగులకు సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు. ఇల్లు లేని దివ్యాంగులకు సొంత స్థలం ఉంటే ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో పాటు స్థలాలు లేనివారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అతి త్వరలో నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులు అందరితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పోచమ్మ తల్లి దీవెనలతో
# ప్రజలంతా చల్లగా ఉండాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య**



శుభోదయం ప్రతినిధి/ శంకర్‌పల్లి : పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలంతా చల్లగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ మాజీ సర్పంచ్ రాజశేఖర్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతో ఆధ్యాత్మికత చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తి నింపుతున్న గోవర్ధన్ రెడ్డి

**సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ**




గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం రాత్రి గుమ్మడిదల మున్సిపాలిటీలో నిర్వహించిన కార్యక్రమంలో స్ట్రైకర్ క్రికెట్ టీంకు రెండు క్రికెట్ కిట్లు, 21 మంది క్రీడాకారులకు క్రికెట్ యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ఇవి మానసిక ఒత్తిడిని తగ్గించడంతోపాటు, ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయని పేర్కొన్నారు. అలాగే, ఆత్మవిశ్వాసాన్ని పెంచి విజేతలుగా నిలవడానికి తోడ్పడతాయని తెలిపారు. సిజిఆర్ ట్రస్ట్ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. క్రీడా సామగ్రి అందుకున్న క్రీడాకారులు, గ్రామస్తులు గోవర్ధన్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను హృదయపూర్వకంగా అభినందించారు. యువత అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి వెజిటబుల్ మార్కెట్ హమాలీ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యములో వైభవంగా పూజలు



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 13: బోయిన్పల్లి వెజిటేబుల్ మార్కెట్ హమాలి యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మహంకాళి బోనాల పలహార బండి ఊరేగింపు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ అసోసియేషన్ సభ్యులు వైభవంగా పూజలు చేసి అమ్మా వారినీ భక్తి శ్రద్ధలతో కొలిచారు. ఈ పూజలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని ప్రతేక పూజలు చేశారు. ఈ కార్యక్రమములో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ ను
# ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య




శుభోదయం ప్రతినిధి, శంకర్‌పల్లి: జులై 13: శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఆదివారం ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ ను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా హీరో ఆది సాయికుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు డా. ఆదిత్య కిరణ్, డా. మాధురిలను ఎమ్మెల్యే అభినందించారు. ఆస్పత్రి యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

# శ్రీరామ కాలనీ పోచమ్మ ఆలయ అలంకారానికి
# వివిధ రకాల పూలను అందించిన గణపతి చించోలే



జలపల్లి, శుభోదయం న్యూస్: మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరామ కాలనీలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు జరుగుతూనయి. శ్రీరామ కాలనీ పోచమ్మ ముఖ్య దేవాలయంలో అమ్మవారు పూల అలంకరణలో భక్తులకు దర్శనమిస్తునది. దేవాలయాన్ని రకరకాల పూలతో అలంకరణ చేశారు దేవల కమిటీ సభ్యులు. దేవాలయానికి రకరకాల పూలను బహుకరించారు గణపతి చించోలే. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు గణపతి చించోలే. ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు చేస్తూ, శ్రీరామ కాలనీ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని దేవాలయం కమిటీ తరఫున పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు ఆలయ కమిటీ సభ్యులు. ఆలయ కమిటీ ఏర్పడిన తర్వాత శ్రీరామ కాలనీ పోచమ్మ దేవాలయం ఎంతగానో అభివృద్ధి చెందింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్జయిని అమ్మవారిని, బానుక నర్మద, కొంతం దీపిక, బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్న ఎంపీ ఈటెల



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) జూలై 13: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని, బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్, 150వ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, బిజెపి పార్టీ నాయకులతో కలిసి, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... హైదరాబాద్ లో 1805 సం:లో పెద్దయెత్తున కలరా వ్యాధి వచ్చి ప్రజలు చనిపోతుంటే, అప్పయ్య ముదిరాజ్, ఉజ్జయిని నుండి అమ్మవారిని తీసుకొనివచ్చి ప్రతిష్టించి పూజలు చేసి మొట్టమొదటి బోనం సమర్పించారనీ తెలిపారు. ఆ చావులు ఆగాలని కోరుకున్న మహనీయుడు ఆయన అని అన్నారు. వారి ఏడవ తరం ఇప్పుడు బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారనీ పేర్కొన్నారు. హైదరాబాద్ లో గోల్కొండ, బల్కంపేట ఎల్లమ్మ తల్లితో మొదలై, లాల్ దర్వాజతో బోనాల పండుగ ముగుస్తుందాని చెప్పారు. ఈ బోనాల పండుగ



మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. ప్రతి ఇల్లు బోనం సమర్పిస్తుందాని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని.. పాడి పంటలతో ప్రజలందరూ సుఖంగా సంతోషంగా ఉండాలని వేడుకున్నారూ. ప్రతి సంవత్సరం మొక్కులు చెల్లించుకకుంటున్నామని, బీజేపీ కోరికను తీర్చాలని కోరుకున్నారూ. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి పార్టీ సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వాస్తు భయంతో సెక్రటేరియట్‌కు రావడం లేదు.. కానీ



**హైదరాబాద్, :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి వాస్తు భయంతో సచివాలయానికి రావడం లేదని, కానీ మీడియా ముందు సవాళ్లు విసురుతూ హద్దులు మీరుతున్నారని వ్యాఖ్యానించారు. కవిత మాట్లాడుతూ.. బీసీలకు మద్దతుగా 22వ తేదీన రైలు రోకో ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించారు. బీసీలపై ప్రభుత్వం చేస్తున్న సర్వే న్యాయబద్ధంగా లేదని, గతంలో కెసిఆర్ చేసిన బిసి సర్వేలో 52 శాతం వచ్చినా.. ఇప్పుడిదే ప్రభుత్వం సర్వే చేస్తే 46 శాతం మాత్రమే చూపించడం అనుమానాస్పదమన్నారు. కొత్తగూడెం సిపిఐ పార్టీ బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వలేదని గుర్తు చేస్తూ.. ఇలాంటి పార్టీలు అవసరమా అనే దానిపై బిసి యువత ఆలోచించాలన్నారు. కవిత ఆరోపించిన మరో ప్రధాన అంశం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారైనా "జై తెలంగాణ" అన్నారా అని ప్రశ్నించారు. కోట్లాది ప్రజల పోరాటంతో ఏర్పడిన తెలంగాణను ఈ ప్రభుత్వం అంగమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైతులు అడగకుండానే సంక్షేమ పథకాలు ఇచ్చినవారు కెసిఆర్ మాత్రమేనన్నారు. ప్రస్తుతం రైతులకు విత్తనాలు, పురుగు మందులు లభ్యం కాకుండా పోయిందని, ప్రభుత్వ నిర్వాహక లోపాన్ని ఎండగట్టారు. రేవంత్ రెడ్డి బీసీలకు మద్దతుగా మాట్లాడితే ఆచరణలో చూపించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగూడెం పరిశ్రమల జిల్లా అయినప్పటికీ.. అధిక కాలుష్యం సమస్యగా మారిందని, దాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని కవిత హామీ ఇచ్చారు. ఇక్కడ మూడు మంది మంత్రులు ఉన్నా విమానాశ్రయం రాలేదని, జాగృతి ఆధ్వర్యంలో విమానాశ్రయ నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విలీనం అయిన ఐదు మండలాలను తిరిగి తెలంగాణలో కలిపేందుకు కృషి చేస్తామన్నారు. రాములవారి భూములపై జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ.. అవసరమైతే ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తానన్నారు.

# ఢిల్లీకి సిద్ధరామయ్య.. సీఎం మార్పుపై కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,:** కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగబోతుందంటూ ఇటీవల పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. కొంత మంది ఎమ్మెల్యేలు కూడా ఆ ప్రకటన చేశారు. డీకే. శివకుమార్‌కు 100 మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉందని.. ఇప్పుడు ముఖ్యమంత్రి మార్పు జరగకపోతే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే ఒకరు మీడియాతో చెప్పారు. దీంతో హైకమాండ్ పెద్దలు రంగంలోకి దిగి చర్చలు కూడా జరిపారు. తాజాగా ఇదే అంశంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఊహాగానాలకు తెరదించుతూ ఒక జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చేశారు. ఐదేళ్ల పాటు తాను ముఖ్యమంత్రిగా ఉంటానని తేల్చి చెప్పారు. నాయకత్వ మార్పుపై ఊహాగానాలను తోసిపుచ్చారు. డీకే.శివకుమార్‌కు ఆశయాలు ఉండొచ్చు.. అలా చాలా మందికి కూడా ముఖ్యమంత్రి పోస్టుపై ఆశ ఉండొచ్చని తెలిపారు. తాను ఎక్కడికీ వెళ్లడం లేదని.. ఐదేళ్లు తానే ఉంటానని పేర్కొన్నారు. అసంతృప్తిపై వస్తున్న వార్తలను కొట్టిపారేశారు. 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మొదటి నుంచి ముఖ్యమంత్రి పోస్ట్‌పై వివాదం నడిచింది. తొలుత డీకే.శివకుమార్ పేరే వినిపించింది. కానీ చివరికి సిద్ధరామయ్యకే ఆ పదవి వరించింది. అప్పట్నుంచీ ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాజాగా అదే పంచాయితీ చోటుచేసుకోవడంతో కర్ణాటకలో పొలిటికల్ దుమారం చెలరేగింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ఇన్‌చార్జ్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా అసంతృప్తి ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. ప్రస్తుతం హైకమాండ్‌ను కలిసేందుకు సిద్ధరామయ్య, డీకే.శివకుమార్ ఢిల్లీకి వెళ్లారు. గురువారం కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్‌తో ఇద్దరూ సమావేశం కానున్నట్లు వర్గాలు తెలిపాయి. ఇక గురువారం సాయంత్రం రాహుల్ గాంధీని డీకే.శివకుమార్ కలవనున్నారు.

# బెట్టింగ్ యాప్స్‌లో సెలబ్రిటీలపై కేసు.. బీజేపీతో ఉండే వాళ్ళను వదిలేస్తారా..



**హైదరాబాద్, :** బెట్టింగ్ యాప్స్ కి ప్రమోషన్ చేసిన రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి లాంటి 29 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేసినందుకు ఈడీకి ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెట్టింగ్ యాప్ లతో కోట్ల మంది యువకుల జీవితాలు నాశనం అయ్యాయని ఆరోపించారు. బెట్టింగ్ యాప్స్ పై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులో కేసు వేశా.. న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే, ఈ కేసులో బీజేపీతో ఉండే వాళ్ళను వదిలేస్తారా? అని ప్రశ్నించారు. బాలకృష్ణ పైన కేసు ఎందుకు నమోదు చెయ్యరు?.. కూటమి ఎమ్మెల్యేలపై కేసు పెట్టలేదా? అని అడిగారు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ కూని చేస్తుంది అని ఆరోపించారు. అలాగే, సిగాచి ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓనర్లను ఎందుకు అరెస్ట్ చెయ్యలేదు?.. ఇదే యూరోపియన్ దేశాల్లో జరిగి ఉంటే కఠిన చర్యలు ఉండేవి, ఇండియాలో మాత్రం బెయిల్స్ వస్తాయని కేఏ పాల్ సెటైర్లు వేశారు. అయితే, అదానీ, అంబానీలకు 15 లక్ష కోట్లు రుణమాఫీ చేస్తారు, కానీ పేదలకు మాత్రం ఏం చేయరు అని కేఏ పాల్ ప్రశ్నించారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు అమ్ముడు పోయారు.. సూపర్ సిక్స్ గురించి అడిగితే నాలుక కోస్తారా?.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ అభ్యర్థిని ప్రజలు కోరుకుంటే పెడుతాను అన్నారు. తనపై ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు.. ఇక, బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంటే బీజేపీతో పెట్టుకున్నట్లే అన్నారు. బీఆర్ఎస్- బీజేపీ ఒక్కటే అని చెప్పుకొచ్చారు. 5 శాతం లేని బీజేపీ 8 సీట్లు ఎలా గెలిచింది.. ఎందుకో తెలుసా.. బీఆర్ఎస్, ఈవీఎంల మహిమ వల్లే 8 ఎంపీ సీట్లలో గెలిచిందన్నారు. పురంధేశ్వరికి డిపాజిట్ కూడా రాకూడదు, కానీ ఈవీఎంలను మేనేజ్ చేసి గెలిచారని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ ఆరోపించారు.

## విదేశాల్లో మగ్గుతున్న నా కొడుకులను రక్షించాలని మహిళ విజ్ఞప్తి.. వెంటనే స్పందించిన పవన్ కల్యాణ్..

సమస్య అంటూ తన దగ్గరకు వచ్చినా.. సాయం అంటూ విజ్ఞప్తి చేసినా.. వెంటనే స్పందించేవాళ్లలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒకరు.. ఇప్పుడు, మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఓ మహిళ విజ్ఞప్తి చేయడంతో వెంటనే స్పందించారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసింది ఓ మహిళ.. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ పవన్ కల్యాణ్ ను కోరారు గండబోయిన సూర్యకుమారి అనే మహిళ.. విజయనగరానికి చెందిన ఆమె- మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని కోరారు.. తమ ఇద్దరు కుమారులతోపాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్టు డిప్యూటీ సీఎంకు వివరించారు.. దీనిపై స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఈ విషయాన్ని వెంటనే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు.. యువకులను విడిపించేందుకు తన వంతు సాయం చేస్తానని ఆ మహిళకు తెలిపారు పవన్ కల్యాణ్..

# ఎఫ్-1 వీసాలు తగ్గాయ్!

## మార్చి-మే మధ్య మన విద్యార్థులకు 9,906 వీసాలు

## గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 27% తగ్గుదల

## వలసలపై ట్రంప్ కఠిన చర్యల ప్రభావమే కారణం




యూఎస్‌లో చదువుకోవాలని, అక్కడ స్థిరపడాలన్న భారతీయ విద్యార్థుల కలలపై ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస వ్యతిరేక విధానం తీవ్ర ప్రభావం చూపుతోంది. దాని ఫలితంగానే భారతీయ విద్యార్థులకు వీసాలు భారీగా తగ్గాయి. 2025 మార్చి-మే మధ్య జారీ అయిన ఎఫ్-1 విద్యార్థి వీసాలు.. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 27% క్షీణించాయి. డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత వలసలపై కఠిన చర్యలు తీసుకోవడం, అలాగే అభ్యర్థుల సామాజిక ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే అనుమతించడం ఇందుకు ప్రధాన కారణాలు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి అంతర్జాతీయ విద్యార్థుల జీవితాలు కష్టాల్లో పడ్డాయి. అమెరికన్ యూనివర్సిటీలు ఏటా ఆగస్టు-డిసెంబర్, జనవరి-మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. భారతీయ విద్యార్థులు సాధారణంగా ఆగస్టు-డిసెంబర్ సెమ్‌నే ఎక్కువగా ఎంపిక చేసుకుంటారు. దీని కోసం 6 నెలల ముందు నుంచే వీసా కోసం ప్రయత్నాలు మొదలుపెడతారు. అలా సాధారణంగా ఏటా మార్చి-జూలై మధ్య వీసాల సందడి ఉంటుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం మార్చి-మే మధ్య భారతీయ విద్యార్థులు 9,906 ఎఫ్-1 (విద్యా) వీసాలను పొందారు. గత ఏడాది ఇదేకాలంలో 13,478 వీసాలను అందుకున్నారు. కోవిడ్-19 తర్వాత 2025 మార్చి-మే నెలల్లో అత్యల్ప స్థాయిలో వీసాలు మంజూరు అయ్యాయని అమెరికా విదేశాంగ శాఖ తాజా నివేదిక తెలిపింది. భారతీయ విద్యార్థులకు అమెరికా ప్రభుత్వం మార్చి-మే నెలల్లో 2022లో 10,894, 2023లో 14,987 వీసాలు జారీ చేసింది. ఏప్రిల్ నాటికి యూఎస్ అధికారులు అక్కడి కనీసం 32 రాష్ట్రాల్లో అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేశారని ఎన్‌బీసీ న్యూస్ తెలిపింది. వీసా దరఖాస్తుదారుల పరిశీలన కోసం యూఎస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త మార్గదర్శకాలను జారీ చేస్తోంది.

### ప్రాసెసింగ్‌కు సమయం..

విద్యార్థుల దరఖాస్తులు తగ్గడం, తిరస్కరణలు పెరగడం, ఇంటర్వ్యూలను షెడ్యూల్ చేయడంలో జాప్యం వీసాల తగ్గుదలకు కారణం అయి ఉండొచ్చని యూఎస్ రాయబార కార్యాలయం చెబుతోంది. ఎఫ్-1 వీసాల ప్రాసెసింగ్‌కు ఎక్కువ సమయం పడుతుందన్న అంచనాతో దరఖాస్తుదారులు వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తోంది. విద్యార్థులకు ఇచ్చే నాన్-ఇమిగ్రెంట్ వీసా దరఖాస్తుల షెడ్యూలింగ్ ప్రారంభం అయిందని, దరఖాస్తుదారులు అపాయింట్‌మెంట్ కోసం సంబంధిత ఎంబసీ, కాన్సులేట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది. 'ప్రపంచవ్యాప్తంగా వీసా జారీ ప్రక్రియ అత్యున్నత ప్రమాణాలకు లోబడి ఉందని నిర్ధారించుకోవడానికి, దరఖాస్తుల పూర్తి పరిశీలనకు తగినంత సమయం ఇవ్వడానికి కాన్సులర్ విభాగాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. వీసా దరఖాస్తుదారులకు యూఎస్‌కు లేదా మా ప్రయోజనాలకు హాని కలిగించే ఉద్దేశం లేదని, వారు కోరిన వీసా కోసం వారి అర్హతను విశ్వసనీయంగా వెల్లడించారని నిర్ధారించుకోవడానికి అనునిత్యం పని చేస్తున్నాం' అని యూఎస్ ఎంబసీ ప్రతినిధులు చెబుతున్నారు.

### మనవాళ్లే ఎక్కువ..

వీసా జారీలో ఇటీవల తగ్గుదల ఉన్నప్పటికీ.. వాస్తవానికి అమెరికాలో భారతీయ విద్యార్థుల సంఖ్య వృద్ధి గణనీయంగా ఉంది. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంలో యూఎస్‌లో అడ్మిషన్స్ తీసుకున్న విదేశీ విద్యార్థుల్లో భారతీయులే అధికం కావడం విశేషం. గత ఏడాది జనవరి-సెప్టెంబర్‌లో భారతీయ విద్యార్థులు 64,008 ఎఫ్-1 వీసాలు అందుకున్నారు. ఇదే కాలంలో 2023లో 1.03 లక్షలు, 2022లో 93,181 వీసాలు జారీ అయ్యాయి.

### తనిఖీలు కఠినం

ట్రంప్ ప్రభుత్వం విదేశీ విద్యార్థుల గురించి లోతుగా పరిశీలించడం ప్రారంభించిన తరుణంలో ఈ తగ్గుదల నమోదు కావడం గమనార్హం. పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు, ప్రభుత్వ వ్యతిరేక చర్యలతో ముడిపడి ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయులతో సహా అనేక మంది వ్యక్తులకు వీసాల రద్దు కూడా జరిగింది. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై మరింత కఠినమైన తనిఖీలను ప్రవేశపెట్టడానికి మే 27 నుంచి జూన్ 18 వరకు కొత్త దరఖాస్తులను నిలిపివేశారు. విద్యార్థి వీసా దరఖాస్తుదారుల కోసం కొత్త ఇంటర్వ్యూలను షెడ్యూల్ చేయడాన్ని నిలిపివేయాలని రాయబార కార్యాలయాలు, కాన్సులర్ విభాగాలను మే నెలలో యూఎస్ ప్రభుత్వం ఆదేశించింది. అంతర్జాతీయ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాల పరిశీలన తప్పనిసరి చేయాలని భావించడం కూడా ఇందుకు కారణం కావచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎఫ్, ఎం, జే విభాగాల వీసాల స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి సోషల్ మీడియా ఖాతాల అయిదు సంవత్సరాల వివరాలను బహిరంగపరచాలని న్యూఢిల్లీలోని యూఎస్ రాయబార కార్యాలయం దరఖాస్తుదారులకు ఆదేశించింది.

# ట్రంప్ తిరుగుబాట!



ఈసారి ఎలాగైనా నోబెల్ శాంతి బహుమతి చేజిక్కించుకోవాలన్న ఆత్రపడుతున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఆగ్రహించి ఉక్రెయిన్‌కు తిరిగి ఆయుధాలు సరఫరా చేయబోతున్నట్టు మంగళవారం ప్రకటించారు. ట్రంప్ వచ్చే నాటికే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతుండగా దాన్ని ఆపాలంటూ పిలుపునిచ్చి పలు దఫాలు రెండు దేశాలతోనూ మాట్లాడారు. దూతల్ని పంపారు. కానీ పుతిన్ ముందు అవేమీ పనిచేయలేదు. మారణాయుధాల డ్రోన్‌లతో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు పలు నగరాలపై దాడులు సాగిస్తూనే ఉన్నారు. అమెరికా నుంచి ఆయుధ సరఫరా నిలిచి పోవటం, దాడులకు అనువైన వేసవి కాలం కావటం రష్యాకు కలిసొచ్చింది. తూర్పు ఉక్రెయిన్‌లోని డొనెస్క్ ప్రాంతాన్ని కైవసం చేసుకోవటం ఆయన లక్ష్యంగా కనబడుతోంది. 2022 తర్వాత ఈ ప్రాంతంలో రష్యాది పైచేయి కావటం ఇదే తొలిసారి. ఇప్పటికే డొనెస్క్ ప్రాంతంలో మూడింట రెండొంతుల ప్రాంతం రష్యా దళాల అధీనమైంది. అక్కడి కాస్టన్‌టేనుకా నగరం తమ వశమైతే డొనెస్క్ ప్రాంతంలో వరసగా ఉన్న నగరాలన్నీ కుప్పకూలుతాయని ఆ దళాలు భావిస్తున్నాయి. దౌత్యం నెరపదల్చుకున్నప్పుడు నిర్దిష్టమైన ప్రతిపాదనలతో ముందుకు రావాలి. మధ్యవర్తిగా రెండు పక్షాలతో మాట్లాడి వారి డిమాండ్లేమిటో ముందు తెలుసుకోవాలి. అటు ఉభయ పక్షాలూ కొంత తగ్గటానికి సిద్ధపడాలి. తగ్గటం మాట అటుంచి రష్యా-ఉక్రెయిన్‌లు రెండూ యుద్ధం కొన సాగింపులోని నిరర్థకతను గుర్తించటం లేదు. ఎప్పటిలా అమెరికా ఆయుధాలు అందజేస్తే తన వంతుగా రష్యాపై దాడులు సాగిస్తాననీ, పర్యవసానంగా ఎప్పటికైనా ఆధిక్యత సాధించగలననీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెబుతున్నారు. ఈ మాటలు మాట్లాడేది ఆయనే అయినా, పలికిస్తున్నది పాశ్చాత్య దేశాలు. ట్రంప్ ఊగిసలాట ధోరణి, దేనికీ కట్టుబడి ఉండని ఆయన వైఖరి వగైరాలు ఏదో దశలో ఉక్రెయిన్‌కు అక్కరకొస్తాయని అవి భావిస్తున్నాయి. నిజానికి ఉక్రెయిన్ ఈ యుద్ధంలో ఎప్పుడో ఓటమిపాలైంది. దాన్ని కప్పిపుచ్చటానికి బైడెన్ ఏలుబడిలోని అమెరికా, పాశ్చాత్య దేశాలూ ఎప్పటికప్పుడు ఉక్రెయిన్‌కు అధునాతన ఆయుధాలందిస్తూ రష్యా నగరాలపై, దాని యుద్ధ నౌకలపై, ఇతరేతర కీలక ప్రాంతాలపై దాడులు కొనసాగేలా చూశాయి. కానీ ట్రంప్ వచ్చాక ఆయుధ సాయం ఆగిపోయింది. ఆర్థిక సాయమూ నిలిచిపోయింది. పాశ్చాత్య దేశాలు అతి కష్టమ్మీద తమ వంతుగా ఆ బరువును భుజాలకెత్తుకున్నా అది ఏ మూలకూ చాలటం లేదు. అందుకే గత పక్షం రోజులుగా రష్యా సాగిస్తున్న వరస దాడులతో ఉక్రెయిన్‌కు ఊపిరాడటం లేదు. డొనెస్క్ నగరాన్ని రక్షించటంలో నిమగ్నమైన తన దళాలకు ఆహారమూ, ఆయుధాలూ పంపటం మాట అటుంచి కనీసం గాయపడినవారిని వెనక్కి తీసుకొచ్చే వెసులుబాటు కూడా దొరకటం లేదు. ఆ నగరం చుట్టూవున్న ప్రాంతాలన్నీ రష్యా చేజిక్కించుకుంది. నిజానికి ఈ యుద్ధం ఉక్రెయిన్ స్వయంకృతం. అమెరికా, పాశ్చాత్య దేశాల మాట విని రష్యాపై గిల్లికజ్జాలకు పోయింది. పక్షంరోజుల్లో రష్యాను దారికి తీసుకురాగలమని పాశ్చాత్య దేశాలు విశ్వసించాయి. రష్యా తమపైకి దండెత్తి వస్తే 'నాటో' సైన్యాలతో దాన్ని సులభంగా మట్టికరిపించగలమను కున్నాయి. ఇందుకోసం ఉక్రెయిన్‌లో తమకు అనుకూలుడైన జెలెన్‌స్కీకి పట్టంగట్టాయి. రష్యాతో సమవుజ్జీ కాకపోవటంతో ఇప్పటికే ఆ దేశం తీవ్రంగా నష్టపోయింది. పాశ్చాత్య దేశాల బాసటతో రష్యాకు నష్టం కలిగించిన మాట నిజమే అయినా, అదే ఇప్పుడు రష్యా పట్టుదలకు కారణమైంది. యుద్ధం ఆపాలని ట్రంప్ నేరుగా పుతిన్‌తో ఫోన్ సంభాషణలు సాగించినప్పుడు ఆయన 'మూల కారణాల'ను ప్రస్తావించారని, అవి పరిష్కారం అయితే తప్ప యుద్ధం ఆపేది లేదన్నారని కథనాలు వెలువడ్డాయి. ఆ మూల కారణాల్లో నాటో దూకుడు ఒకటైతే, ఉక్రెయిన్‌ను ఉసిగొల్పటం రెండోది. యూరప్ భద్రతకు సంబంధించి కొత్త అమరిక ఉండాలని, యుద్ధం ఆగాక ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వమీయరాదని పుతిన్ కోరుతున్నారు. నాటో కూటమి ఏర్పడినప్పుడు సోవియెట్ యూనియన్ నుంచి పశ్చిమ యూరప్‌ను పరిరక్షించటమే ధ్యేయమని అది ప్రకటించింది. అదే నిజమైతే 1989లో సోవియెట్ కుప్పకూలి అనేక దేశాలుగా విడివడినాక నాటో అవసరం ఏముంది? సోవియెట్ చివరి అధినేత గోర్బచెవ్ అప్పట్లో ఒక ప్రతిపాదన చేశారు. 'నాటోను రద్దయినా చేయండి... లేక ఆ కూటమిలో మాకు చోటైనా ఇవ్వండి' అన్నదే దాని సారాంశం. అందువల్ల యూరప్ బలపడుతుందనీ, సౌభాగ్యవంతమవుతుందనీ ఆయన చెప్పారు. కానీ అమెరికా ఇందులో కీడు శంకించింది. యూరప్ తనను మించి ఎదుగుతుందని భయపడింది. తూర్పు యూరప్ దేశాలను నాటోలో చేర్చుకోబోమని అప్పట్లో గోర్బచెవ్‌కి హామీ ఇచ్చారు. కానీ అర డజను దేశాలకు సభ్యత్వమిచ్చారు. వేరే దేశాలతో సరిహద్దు తగాదాలు లేని దేశాలను మాత్రమే చేర్చుకోవాలన్న నిబంధనకు మంగళం పాడారు. చివరకు ఉక్రెయిన్‌ను చేర్చుకోవటానికీ సిద్ధపడ్డారు. రష్యాపైకి ఉసిగొల్పారు. వీటిని చర్చించకుండా, ఎలాంటి పరిష్కారం అవసరమో యోచించకుండా ట్రంప్ తన ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా 'యుద్ధం ఆపండం'టూ సందేశాలు పెడుతూ, నోబెల్ శాంతి బహుమతి కోసం ఎదురుచూస్తూ కాలం గడిపితే ఫలితం ఉండదు. ట్రంప్ నిజంగా యుద్ధం ఆపదల్చుకుంటే తటస్థ ఉక్రెయిన్‌కు పూచీపడాలి. నాటో విస్తరణ ఉండబోదని తెలపాలి. ట్రంప్ ఆ పని

# కాలుష్యంతో 'అమ్మ' పోరాటం




అంతర్జాతీయ ఆధిపత్యం కోసం మానవ వినాశకర బాంబులతో యుద్ధాలకు పాల్పడుతున్నారు. ఈ విపరీత ధోరణితో మానవుడు సృష్టించలేని సహజ సంపదలను ధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు గర్భిణులపై తీవ్ర దుష్ప్రభావాలు చూపే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. గత ఐదేళ్లలో భూ ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయిలో పెరుగుదల చోటుచేసుకుంటున్నట్లు "క్లైమెట్ సెంట్రల్" తాజా అధ్యయనంలో వెల్లడైంది. దీనివల్ల మాతాశిశు ఆరోగ్యానికి సమస్యలు ఎదురవుతాయని సంస్థ స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 90శాతం దేశాల్లోని 63 శాతం నగరాల్లో పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయి. భారత్‌లోనూ ఈవాతావరణం ఉందని "క్లైమెట్ సెంట్రల్" తన అధ్యయన పత్రంలో హెచ్చరించింది. గత ఐదేళ్లలో అధిక ఉష్ణోగ్రతల నమోదు అనూహ్యంగా పెరుగుతుంది. ఏప్రిల్, మే నెలలో 37-45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయి. కొన్నిసార్లు 49 డిగ్రీల వరకు కూడా నమోదవుతాయి. సగటున 30 రోజులు ఈ తరహా ఎండలుంటాయి. తాజా అధ్యయనంలో 37 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు ఎండా కాలంలోనే కాకుండా ఇతర సీజన్‌లోనూ ఉన్నట్టు వెల్లడైంది. 2020-24 వరకు ఐదేళ్లపాటు 247 దేశాల్లో, 940 నగరాల్లో ఈ సంస్థ రోజు వారి ఉష్ణోగ్రతలను విశ్లేషించింది. 2020కి ఐదేండ్ల ముందు వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల నమోదు, గర్భిణుల ఆరోగ్యం, ముందస్తు జననాలు తదితర అంశాలను కూడా పరిశీలించింది. వాతావరణంలోని మార్పుల వల్ల గర్భిణులకు ముప్పు దాదాపు రెట్టింపయినట్టు పరిశోధనలో గుర్తించింది. ఇలా క్రమంగా భూ వాతావరణం వేడెక్కడం, ఏడాది పొడవునా ఉక్కపోత వాతావరణం ఉంటుంది. మరోవైపు అకాల వర్షాలు, చలికాలంలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాతావరణంలో ఇంతలా మార్పులకు ప్రధాన కారణం పొల్యూషన్, పెస్టిసైడ్స్, ప్లాస్టిక్స్-పీపీపీగా నిర్ధారించింది. వాహనాలు, పరిశ్రమల ద్వారా వెలువడుతున్న హానికర ఉద్గారాలు భూతాపాన్ని పెంచేస్తున్నాయి. భూమి, వాయు, జల కాలుష్యాలు, అడ్డగోలుగా అడవుల నరికేయడంలాంటి మానవ చర్యల వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతున్నాయి. 78 దేశాల్లో 2020 నుంచి 2024 సంవత్సరాల్లో గర్భిణులకు ముప్పును పెంచే ఉష్ణోగ్రతలు నమోదయ్యే రోజుల సంఖ్య దాదాపు 30 అదనంగా పెరగడం ఆందోళన కలిగించే అంశం. బొగ్గు, చమురు, గ్యాస్ తదితర శిలాజ ఇంధనాలను అధికంగా వినియోగించడం ద్వారా ఏర్పడిన వాతావరణ కాలుష్యం. గర్భిణులపై ప్రమాదకర ప్రభావాన్ని చూపుతోంది. మన దేశంలోనూ అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై తీవ్రంగానే ఉంది. పనాజీ(గోవా)లో 39 రోజులు, తిరువనంతపురంలో 36, సిక్కింలో 32, ముంబాయి లో 26 చెన్నరు, బెంగళూరు, పూణే నగరాల్లో అదనంగా ఏడు రోజులు గర్భిణులు అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్నీ కూడా గత పదేండ్లలోనే చోటు చేసుకున్నాయి. ముప్పును తగ్గించడం ఎలా అంటే, అడవులను ఇష్టానుసారంగా నరికివేయకుండా, సంరక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామాలు, పట్టణాల్లోనూ చిన్నపాటి వనాలను పెంచాలి. కార్బన ఉద్గారాలను తగ్గించాలి. గాలి, నీటి కాలుష్యం అరికట్టాలి. కాలుష్య రహిత పరిశ్రమలను, వాహనాలను ప్రోత్సహించాలి. ఇంతగా పొల్యూషన్ పెరుగుతున్న పరిస్థితిలో గర్భిణీ దశ నుంచి ప్రసవం వరకూ..సాధారణం కంటే ఒక్క డిగ్రీ ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైన ఆ ప్రభావం మనపై కచ్చితంగా పడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గర్భిణులపై అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా దుష్ప్రభావం ఉంటుంది. గర్భిణిగా ఉన్నప్పుడే కాదు, ప్రసవం తర్వాత కూడా డిహైడ్రేషన్, కండ రాలు పట్టేయడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ ప్రభావం కడుపులో పెరుగుతున్న శిశువుపై కూడా ఉంటుంది. ముందస్తు జననాలకు కారణం అవుతుంది. వాయు కాలుష్యంలోని కార్బన్ డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ తదితర ప్రమాదకరమైన వాయువులే కాకుండా పది మైక్రో మీటర్ కంటే తక్కువ పరిమాణం ఉన్న ధూళికణాలు వంటివి కూడా గర్భిణులకు సమస్యలు కలగజేస్తాయి. అధిక రక్తపోటు, మధుమేహం ఆసుపత్రుల్లో చేరాల్సి రావడం, తొలి మూడు నెలల్లోనే గర్భస్రావం, తల్లికి తీవ్ర అనారోగ్యం, తల్లి మరణం మృత శిశువు లేదా ముందస్తు జననం తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టడం వంటి సమస్యలు ఎదుర వుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మానవజాతి సృష్టికర్తలైన గర్భిణుల ఆరోగ్యం బాగుంటేనే భావితరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్రాల పాలకులు సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిష్కారం కోసం తక్షణం



# సౌండ్ పెంచేలా పూజా హెగ్డే గ్లామర్ ట్రీట్




రజనీకాంత్ హీరోగా, లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తున్న పాన్ ఇండియా మాస్ ఎంటర్టైనర్ 'కూలీ'పై ఎప్పుడో మొదలైన హైప్ ఇంకా పెరుగుతూనే ఉంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, మ్యూజికల్ బిట్, స్టార్ క్యాస్టింగ్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అనిరుధ్ మ్యూజిక్, అన్బరివ్ యాక్షన్ మాస్టర్స్ హ్యాండిల్ చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. అగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్, నాగార్జున, శృతి హాసన్, సత్యరాజ్, అమీర్ ఖాన్ లాంటి తారాగణం ఉన్నప్పటికీ, ఇప్పుడు మరో క్రేజీ సాంగ్ కు సంబంధించిన అప్‌డేట్ వైరల్ అవుతోంది. అదే.. 'మోనికా' అనే సాంగ్. ఈ పాటలో గ్లామరస్ గర్ల్ పూజా హెగ్డే స్పెషల్ గా హైలెట్ కానుంది. ఈ సందర్భంగా 'మోనికా' అంటూ విడుదల చేసిన పోస్టర్ ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది. పోస్టర్‌లో పూజా హెగ్డే ఎర్ర గౌన్‌లో గ్రేస్ ఫుల్‌గా కనిపిస్తున్నారు. బ్యాక్‌డ్రాప్‌గా బిగ్ రెడ్ కర్టెన్ వుండగా.. మోనికా క్యారెక్టర్‌ను ప్రెజెంట్ చేసే విధానం సినిమాకి ఉన్న విజువల్ స్టైల్‌ను హైలైట్ చేస్తోంది. ఈ లుక్‌లో పూజా చాలా గ్లామరస్‌గా ఉండగా, క్యారెక్టర్‌కి కావాల్సిన గ్లామర్ టచ్ ను గట్టిగానే చూపించారు. ఈ పాట చిత్రం నుండి రెండో సింగిల్ కావడం, మోనికా పాత్రకు ప్రత్యేకంగా ఈ లుక్ రివీల్ చేయడం చూస్తే.. సినిమాలో పూజా పాత్ర ఓ స్పెషల్ యాడిషన్ అని తెలుస్తోంది. జులై 11న సాయంత్రం 6 గంటలకు ఈ సాంగ్ విడుదల కానుంది. మాస్ మసాలా సినిమాల్లో స్పెషల్ సాంగ్‌లు ఎలా ఉంటాయో తెలుసు కాబట్టి, మోనికా సాంగ్ కూడా అలాంటి బ్లాక్‌బస్టర్ అయ్యే ఛాన్స్ ఎక్కువే. టీజర్, ఫస్ట్ సింగిల్‌కు వచ్చిన రెస్పాన్స్ చూస్తే ఈ పాటకు కూడా భారీ రెస్పాన్స్ రావడం ఖాయం. పూజా హెగ్డే కోలీవుడ్‌లో సూర్యతో చేసిన 'రెట్రో' తర్వాత 'కూలీ'లో ఇలా కనిపిస్తుండడం విశేషం. గ్లామర్‌తో పాటు డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌లోనూ ఆమెకు ప్రత్యేక క్రేజ్ ఉంది. ఈ పాట ఆమె కెరీర్‌కు మళ్లీ స్పీడ్ ఇస్తుందని భావిస్తున్నారు. అందుకే మోనికా పాత్రకు స్పెషల్




ప్రమోషన్ ఇస్తూ సినిమా బజ్‌ను మళ్ళీ పెంచారు. మొత్తానికి 'కూలీ'లో మోనికా సాంగ్‌తో పూజా దుమ్మురేపేందుకు రెడీ అయిపోయారు.




## 'కేడీ ది డెవిల్' భారీ యాక్షన్ సినిమా (టీజర్)




కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి మరో పాన్ ఇండియా చిత్రం 'కేడీ ది డెవిల్' రాబోతుంది. తాజాగా టీజర్ విడుదల చేశారు. ఒకప్పుడు కర్ణాటక రాష్ట్రానికే పరిమితం అయిన కన్నడ త్ర పరిశ్రమ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో దుమ్మురేపుతోంది. కేజీఎఫ్, కేజీఎఫ్-2, విక్రాంత్ రోణా, చార్లీ 777, కాంతార తదితర చిత్రాలు ఇతర పరిశ్రమలను కన్నడం వైపు తిరిగి చూసేలా చేశాయి. ధృవ సర్జా కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలక పాత్ర పోషించారు. ఆపై శిల్పాశెట్టితోపాటు రవిచంద్రన్ నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం తమిళనాడు విడుదల హక్కులను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ మూవీస్ సంస్థ భారీ ధరకు కొనుగోలు చేసింది. కన్నడం, తెలుగు, తమిళం, మలయాళం హిందీ భాషల్లో భారీ ఎత్తున ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదల కానుంది. కేవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కోనంకి, నిషా వెంకట్ కోనంకి నిర్మించారు.

# ధనుష్ మరో కొత్త ప్రయోగం




సూపర్ టాలెంట్, వెర్సటైల్ నటుడిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న కోలీవుడ్ హీరో ధనుష్.. మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో అభిమానులను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యాడు. ఇటీవలే కుబేర సినిమాతో మంచి హిట్ అందుకున్న ధనుష్, తన నెక్ట్స్ సినిమాగా పూర్తి స్థాయి రూరల్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇప్పటివరకు వేరే వేరే జానర్స్‌లో నటించిన ఈ హీరో.. ఇప్పుడు మళ్లీ ఓ డిప్ ఎమోషనల్ కథ కోసం రెడీ అవుతున్నాడు. ఈ సినిమా ధనుష్ కెరీర్‌లో 54వ చిత్రం. సెన్సిటివ్ కథనాల్ని తెరకెక్కించడంలో దిట్ట అయిన విగ్నేష్ రాజా ఈ సినిమాకు దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. పలు చిన్న సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ టాలెంటెడ్ డైరెక్టర్.. ఈసారి ధనుష్‌తో కలిసి ఓ డిఫరెంట్ కథను తెరపై ఆవిష్కరించనున్నట్టు తెలుస్తోంది. ఈ కాంబినేషన్ సినిమాపై అభిమానుల్లో ఇప్పటికే మంచి అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ధనుష్ తలదించుకుని నిలబడిన విధానం, వెనుక కాలిపోతున్న పత్తి పంటలు కనిపించగా, గ్రామీణ వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విజువల్ చూస్తే.. ధనుష్ ఈ సినిమాలో రైతు పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. రైతుల జీవితం, కష్టాలు, నష్టాలు వంటి భావోద్వేగాలను ఈ సినిమా ప్రధానంగా ప్రస్తావించనుందని అనిపిస్తుంది. ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌కు ఇప్పటికే కొన్ని బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ ఉన్న నేపథ్యంలో.. ఈసారి కూడా మంచి మ్యూజిక్ ట్రాక్ రావొచ్చనే నమ్మకం వుంది. కథనానికి తగ్గ మ్యూజిక్‌తో భావోద్వేగాన్ని మరింత పెంచేందుకు జీవీ ప్రాసెస్‌లో ఉన్నాడట. రూరల్ బ్యాక్‌డ్రాప్‌కు అనుగుణంగా ట్రెడిషనల్ టచ్‌తో మ్యూజిక్ ఉండనుంది. వేల్స్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, థింక్ స్టూడియోస్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. లిమిటెడ్ బడ్జెట్‌తో కాకుండా, కథకు తగ్గట్టుగా మంచి ప్రొడక్షన్ విలువలతో ఈ సినిమా తెరకెక్కనుంది. ప్రస్తుతం షూటింగ్ ప్రారంభమైంది. తొలిదశలోనే సినిమా కాన్సెప్ట్‌కు సంబంధించి ఆసక్తికరంగా ప్రచారం జరగడం ఈ చిత్రానికి బజ్ పెంచుతోంది. మొత్తానికి ధనుష్ - విగ్నేష్ రాజా కాంబినేషన్ నుంచి వస్తున్న ఈ న్యూ ఏజ్ రూరల్ డ్రామా.. భావోద్వేగాలకు, రైతు సమస్యలకు అద్దం పడుతూ, థియేటర్లలో ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతి ఇవ్వనుంది. మరి ధనుష్ మళ్లీ తన నటనతో ఏ స్థాయిలో ఆకట్టుకుంటాడో చూడాలి.

# థాయ్ అందాల నడుమ నైరా స్కిన్ షో



తెలుగు సినిమా 'ఆ ఒక్కడు'తో 2009లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నైరా బెనర్జీ. మొదటి సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా ప్రయత్నాలు ఆపలేదు. తదుపరి ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించింది. కానీ అక్కడ, ఇక్కడ ఆశించిన స్థాయిలో విజయాలను దక్కించుకోలేక పోయింది. రామ్ చరణ్ హీరోగా నటించిన ఆరంజ్ సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. అది కూడా ఈమెకు ఆఫర్లు తెచ్చి పెట్టడంలో విఫలం అయింది. తెలుగులో ఈమె చేసిన సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఇప్పటికీ ఈమెకు తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు లేదని చెప్పాలి. మలయాళం, కన్నడం, తమిళ్ భాషల సినిమాల్లోనూ ఈమెకు ఆఫర్లు వచ్చాయి. కానీ అవేవి ఈమె కెరీర్‌కి టర్న్ తీసుకు రాలేక పోయాయి. దాంతో 2017 నుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. కన్నడంలో ఈమె నటించి పులి సినిమా చివరిది. వెండి తెరకు దూరంగా ఉంటున్న నైరా బెనర్జీ బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చింది. బుల్లి తెరపై ఈమెకు మంచి స్పందన లభించింది. 2019 నుంచి బుల్లి తెరపై ఈమె సందడి కొనసాగుతోంది. హిందీ టీవీ షోలు, రియాల్టీ షో ల్లో ఈమె పాల్గొనడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడంతో ఇప్పటి సినిమాల్లో సక్సెస్ దక్కించుకోలేదు. కరోనా సమయం నుంచి సినిమాలకు దూరంగా ఉంటున్న ఈమెకు చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా థాయ్‌లాండ్‌లో సెయిలింగ్‌కు వెళ్లాను అంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అక్కడి అందాలను పంచుకున్న నైరా తన అందాల విందును చేసింది. నైరా అందాలకు నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. ఈ మధ్య కాలంలో నైరా బెనర్జీ సోషల్ మీడియాలో ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తోంది. అందమైన పింక్ బికినీలో ఈమె చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందమైన థాయిలాండ్‌లో అంతకు మించిన అందమైన నైరా బెనర్జీ అందాల ఆరబోత ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ఇంత అందంగా ఉంటే ఎలా అమ్మడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. ఏకంగా ఆరు మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది ఇప్పుడు ఈ ఫోటోలతో మరోసారి ఆమె వైరల్ అవుతోంది. నైరా ఇంత అందంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీలో రావాల్సిన గుర్తింపు దక్కక పోవడం నిరాశను కలిగిస్తుందని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా ఈ అమ్మడి యొక్క అందాల జోరు మాత్రం తగ్గడం లేదు.

## సూపర్ హిట్ ప్రాంచైజీ
# హీరోయిన్ బిగ్ ట్విస్ట్..!






బాలీవుడ్‌లో హిట్ సినిమాల ప్రాంచైజీల జోరు నడుస్తోంది. ఈ మధ్య కాలంలో పలు ప్రాంచైజీ సినిమాలు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అందుకే ముందు ముందు రాబోతున్న ప్రాంచైజీ సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' ప్రాంచైజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో డాన్ 3 సినిమా కోసం చాలా కాలంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ప్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ మధ్య డాన్ 3 అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. డాన్ 3 లో షారుఖ్ ఖాన్ కాకుండా రణ్వీర్ సింగ్ నటించబోతున్నాడు. ఇప్పటికే ఆ విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమాలో కీలక పాత్రల్లో బాలీవుడ్ స్టార్స్ పలువురు కనిపించబోతు న్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డాన్ 3 సినిమాను ప్రకటించిన సమయంలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ముద్దుగుమ్మ కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. దాదాపు ఏడాది క్రితమే టాక్స్ నడిచాయి. ఆ సమయంలో కియారా అద్వానీ డాన్ 3 లో నటించేందుకు ఆసక్తి కనబర్చింది, అంతే కాకుండా ఆ సినిమా షూటింగ్ కోసం ఎదురు చూస్తున్నట్లు సన్నిహితులతో చెబుతూ ఉండేది. డాన్ 3 షూటింగ్ ప్రారంభంలో జాప్యం జరగడంతో పాటు, కియారా అద్వానీ గర్భవతి కావడంతో సందిగ్ధం నెలకొంది. డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ నటించాలంటే సినిమా మరో ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే కియారా అద్వానీ ప్రస్తుతం గర్భవతి కావడంతో, ఆమె బిడ్డకు జన్మనిచ్చి, కొన్నాళ్ల విశ్రాంతి తీసుకునే వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే కియారా అద్వానీ స్థానంలో మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే విషయమై మేకర్స్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ స్థానంను కృతి సనన్ భర్తీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఆరంభం నుంచి ప్రారంభం కాబోతున్న డాన్ 3 షూటింగ్‌కి కియారా అద్వానీ పాల్గొనే అవకాశాలు లేవు. అందుకే ఈ సినిమాలో ఆమెకు బదులుగా బాలీవుడ్‌లో ఈ మధ్య ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ కృతి సనన్ ని ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈమధ్య కాలంలో కియారా అద్వానీ పలు సినిమాలను గర్భం దాల్చడం వల్ల వదులుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటన్నింటిలో డాన్ 3 ఖచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా చెప్పుకోవాలి. వార్ 2 సినిమాతో రాబోతున్న కియారా అద్వానీకి డాన్ 3 మిస్ కావడం కెరీర్‌లోనే బిగ్ పాయింట్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కియారా అద్వానీ 2027 వరకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేవని ఆమె సన్నిహితులు అంటున్నారు. కియారా అద్వానీ మాత్రం ఎప్పుడు రీ ఎంట్రీ అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్..
## విజయ్ దేవరకొండ, రానా సహా 29మందిపై ఈడీ కేసు



హైదరాబాద్: బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లకు సంబంధించి 29 మంది సినీ సెలబ్రిటీలు, కంపెనీలపై ఈడీ కేసులు నమోదు చేసింది. సినీ నటులు విజయ్ దేవరకొండ, రానా, మంచు లక్ష్మి, ప్రకాశ్‌రాజ్, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, శ్రీముఖి తదితరులపై సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ జరపనుంది. సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్, ఇన్‌ఫ్లూయెన్సర్లను పీఎంఎల్‌ఏ కింద విచారించనుంది. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో యాంకర్లు, బుల్లితెర నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల నుంచి సినీ ప్రముఖుల వరకూ అందరిపైనా ఇప్పటికే తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, వైకాపా అధికార ప్రతినిధి శ్యామల, బుల్లితెర నటులు, ఇన్‌ఫ్లుయెన్సర్లు శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృతాచౌదరి, నయనిపావని, నేహాపఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణుప్రియ, హర్షసాయి, భయ్యా సన్నీయాదవ్, టేస్టీ తేజ, రీతూచౌదరి, బండారు సుప్రీత తదితరుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. బీఎన్ఎస్‌లోని 318(4), 112, రెడ్‌విత్ 49, తెలంగాణ గేమింగ్ యాక్ట్‌లోని 3, 3(ఎ), 4 సెక్షన్లు, ఐటీ చట్టం 2000, 2008లోని 66డి సెక్షన్ల కింద ఈ కేసు నమోదైంది. హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేయనుంది. చట్టవిరుద్ధ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు విస్తృతంగా ప్రచారం చేశారని ఆరోపణలున్నాయి. ఇందుకు వారు భారీగా కమీషన్, పారితోషికం తీసుకున్నారని పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ యాప్‌ల కారణంగా అప్పులపాలై అనేక మంది ఆత్మహత్యలు చేసుకోగా, చాలా కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు

# 'పుష్ప' జోడీ మరోసారి?



పుష్పరాజ్‌గా అల్లు అర్జున్... శ్రీవల్లిగా రష్మిక కలిసి 'పుష్ప' సినిమాలతో చేసిన సందడి అంతా ఇంతా కాదు. మరొకరిని ఊహించుకోలేం అనేంతగా ఆ పాత్రల్లో ఒదిగిపోయారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకి హైలెట్‌గా నిలిచింది. విజయవంతమైన ఆ జోడీ మరోసారి తెరపై సందడి చేయనున్నట్టు సమాచారం. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో ముగ్గురు కథానాయికలకి చోటుందని సమాచారం. ఓ కథానాయిక దీపికా పదుకొణే ఎంపికయ్యారు. మరో పాత్ర కోసం మృణాల్ ఠాకూర్ దాదాపుగా ఎంపికైనట్టు సమాచారం. మరో కథానాయికగా రష్మిక నటించనున్నట్టు సమాచారం. ఇదివరకు జాన్వీ కపూర్ పేరు వినిపించింది. అయితే చిత్రబృందం రష్మిక మందన్నతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. అన్నీ కుదిరితే ఈ జోడీ మరోసారి తెరపై సందడి చేయడం ఖాయం. అల్లు అర్జున్ - అట్లీ కలయికలో సినిమాపై రోజుకొక ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న ఈ సినిమాని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.